



19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 10 మార్చి 2026 పేజీలు 14


## ప్రజావాణికి 289 దరఖాస్తులు



ధరఖాస్తులకు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**వికారాబాద్జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మార్చి 09)**: జిల్లా లో ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. సోమవారము సమీకృత కార్యాలయాల సమావేశము హాలు నందు నిర్వహించిన ప్రజావాణికి 289 దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణికి ప్రజలు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వస్తారని వారికీ సంబంధించిన సమస్యల వివరాలతో ఇచ్చిన దరకాస్తు ను పరిశీలించి సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడం అధికారుల బాధ్యత అని అన్నారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు జాగ్రత్తగా చదివి, అందులో పేర్కొన్న సమస్యలను పూర్తిగా అర్థం చేసుకుని, అవసరమైన విచారణ జరిపి సరైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత కాలంలో పరిష్కరించి స్పష్టమైన నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలు, ఆరోగ్య శాఖ ,పంచాయతీ రాజ్,డి పి ఓ , అటవీ శాఖ, డీఆర్డీఏ, వ్యవసాయ శాఖ ,ప్రణాళిక శాఖ, గనుల శాఖ, భూ సేకరణ వివిధ జిల్లా అధికారుల వద్ద పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై

మిగతా 3లో

## వికలాంగుల సంక్షేమానికి అన్ని వేళలా కృషి

- దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, వీల్ చైర్లు పంపిణీ



దివ్యాంగులను ఉద్దేశించి మాట్లాతున్న కలెక్టర్



వికలాంగులకు త్రీ వీలర్ బైక్ లు,ట్రై సైకిల్ లను పంపిణీ చేస్తున్న కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 09)**: దివ్యాంగుల ఆర్థిక మరియు సామాజిక సంక్షేమానికి ప్రభుత్వం అన్నివేళలా కృషి చేస్తోందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తెలిపారు. ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకుని దివ్యాంగులు జీవితంలో ఆర్థికంగా ఎదగాలని ఆయన సూచించారు. సోమవారం అల్వాల్లోని సఖీ సెంటర్లో జిల్లా మహిళా, శిశు, వికలాంగుల

మిగతా 3లో

## ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- కేశంపేటలో మెగా వైద్యశిబిరం ప్రారంభం

**కేశంపేట, మేజర్న్యూస్ (మార్చి09)**: రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రజా ప్రణాళిక (99 రోజుల కార్యచరణ ప్రణాళిక) కార్యక్రమంలో భాగంగా కేశంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నిర్వహించిన మెగా వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలుగా చేపట్టిన అభివృద్ధి నిరుపేదలకు ఎంతో మేలు చేసిందని తెలిపారు.

మిగతా 3లో



కేశంపేట ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచలను పాటించాలి

- వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించాలి
- చేవెళ్ల మున్సిపల్ చైర్పర్సన్ సమతావెంకట్రెడ్డి

**చేవెళ్ల, మేజర్న్యూస్(మార్చి09)**: రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించాలని చేవెళ్ల మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమతావెంకట్రెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల రైతువేదికలో వ్యవసాయ శాఖ, వ్యవసాయ సాంకేతిక యాజమాన్యం సంస్థ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. రైతులు వ్యవసాయ శాఖ, శాస్త్రవేత్తల సలహాల, సూచనాలతో

మిగతా 3లో



మాట్లాడుతున్న చైర్పర్సన్

## హెచ్పివి వ్యాక్సినేషన్ వాల్పోస్టర్ విడుదల




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్న్యూస్ (మార్చి 09)**: సమీకృత జిల్లా కార్యాలయంలోని మీటింగ్ హాల్ నందు జిల్లావ్యాప్తంగా ఈ నెల 8 నుండి ప్రారంభమైన హెచ్ పి వి వ్యాక్సినేషన్ సంబంధించి ఐఇసి మెటీరియల్ ను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, అడిషనల్ కలెక్టర్ రాజేశ్వరి, జెడ్పీ సీఈవో సుధీర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణకుమారి పాల్గొన్నారు.

## ఆడ బిడ్డల వివాహాలకు అర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

- కళ్యాణ లక్ష్మీ పథకంలో ఎవరైన డబ్బులు తీసుకుంటే చర్యలు
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్రెడ్డి

8 లో



## ఆడపిల్ల చదువుకుంటేనే సమాజం అభివృద్ధి

- డా. రాధ మను చౌదరి
- జిల్లా కలెక్టరేట్లో టీజీవోఏ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి09)**: ఒక అమ్మాయి చదువుకుంటే కుటుంబమే కాదు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ సతీమణి మిక్కిలినేని డా. రాధ మను చౌదరి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీజీవోఏ) ఆధ్వర్యంలో సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభా కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి రెవెన్యూ అధికారి చంద్రావతితో కలిసి ముఖ్య అతిథిగా డా. రాధ మను చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,.. మహిళలు విద్యతో, ఆత్మవిశ్వాసంతో




మిగతా 3లో

## అంతిరెడ్డిగూడ పృథ్వీకాలనీలో లోపించిన పారిశుద్ధ్యం

**ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని కాలనీవాసుల డిమాండ్**



నందిగామ, మేజర్‌న్యూస్ (మార్చి 09): నందిగామ మండలం అంతిరెడ్డిగూడ గ్రామపంచాయతీ పరిధిలోని పృథ్వీకాలనీలో పట్టించుకునేవారు కరువై అంతర్గత రహదారులు మురుగుతో నిండి తాము దుర్గంధంలో మగ్గుతున్నట్లు కాలనీవాసులు పేర్కొంటున్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన –ప్రగతి ప్రణాళికతో ఊరురా పండగల చేపడుతున్నప్పటికి తమ పృథ్వీ కాలనీలో మాత్రం కనీసం పారిశుధ్య సమస్యలను కూడ పట్టించుకునేవారు కరువైనట్లు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కాలనీలో అంతర్గతరహదారుల దుస్థితి అద్వానంగా మారగా అండర్ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి మురుగునీటి మడుగులను తలపిస్తున్నట్లు కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఈ గోతులలో మురుగునీరు నిలిచి ఈగలు, దోమలు పెరిగి అంటువ్యాధుల భయంతో అల్లాడుతున్నామని, అంతేగాకుండ మురుగు నీటితో రహదారిపై వచ్చి పోయే వాహనాలకు ,కాలినడకన వెళ్ళే పాదచారులకు సైతం ఇబ్బందిగా మారిందని వారు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా గ్రామసర్పంచ్, పాలకవర్గం, సంబంధిత అధికారులు తమ సమస్యలను పరిష్కరించేలా రహదారిపై గోతులను పూడ్చి మురుగునీటి బెడద లేకుండ చూడాలని పృథ్వీకాలనీవాసులు కోరుతున్నారు.

## ప్రజావాణికి 99 ఫిర్యాదులు



రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి 09) : జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 99 ఫిర్యాదులు అందాయి. అందులో రెవెన్యూ శాఖ నుండి 19, ఇతర శాఖలకు సంబంధించి 80 ఫిర్యాదుల అందాయి. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.



ఈ కార్యక్రమంలో డీఆర్వో సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**వైట్ వాషింగ్ పనులను ప్రారంభించిన అదనపు కలెక్టర్**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ చంద్రారెడ్డి సోమవారం రాజేంద్రనగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డితో కలిసి శంషాబాద్ తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి, వైట్ వాషింగ్ పనులు మరియు శుభ్రపరిచే కార్యకలాపాలను ప్రారంభించారు.

## మహిళా రైతులకు ఆధునిక వ్యవసాయంపై అవగాహన కల్పించిన అగ్రి మేళా




షాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 09)రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర ఆహ్వానం మేరకు మండలానికి చెందిన షాబాద్ రైతు ఫెడ్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సి.ఈ.ఓ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో... మహిళా రైతులు రాజేంద్రనగర్‌లో నిర్వహిస్తున్న పీజేటీఎస్ఏయూ కోరమండల్ మెగా అగ్రి మేళాను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా మహిళా రైతులు వ్యవసాయంలో కొత్త సాంకేతికతలు, ఆధునిక పద్ధతులు, పంటల నిర్వహణ విధానాలు మరియు వ్యవసాయ యంత్రాలపై అవగాహన పొందారు. అగ్రి మేళాలో ఏర్పాటు చేసిన వివిధ ప్రదర్శన స్టాళ్లను పరిశీలించిన మహిళా రైతులు పంటల దిగుబడి పెంచే పద్ధతులు, సమగ్ర కీటక నియంత్రణ, సేంద్రియ వ్యవసాయం, నీటి పొదుపు సాంకేతికతలు వంటి అంశాలపై నిపుణుల నుండి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా మహిళా రైతుల కోసం అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు మరియు వ్యవసాయ రంగంలో మహిళల పాత్రపై కూడా అవగాహన కల్పించబడింది. ఈ సందర్శన ద్వారా మహిళా రైతులు ఆధునిక వ్యవసాయ విధానాలను తమ పొలాల్లో అమలు చేసి మెరుగైన దిగుబడులు సాధించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలో మహిళల భాగస్వామ్యం పెరగడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాబాద్ రైతు ఫెడ్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ప్రతినిధులు మరియు పలువురు మహిళా రైతులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి మున్సిపల్ అభివృద్ధికి మున్సిపల్ పాలకవర్గం నిరంతరం కృషి చేయాలి : ఎమ్మెల్యే కాలె యాదయ్య

**- మున్సిపాలిటీలో ప్రతి వార్డు అభివృద్ధికి సమాన నిధులు - మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ - ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శంకర్‌పల్లిలో 5కే రన్**






శంకర్పల్లి మేజర్ న్యూస్( మార్చి 9) శంకర్పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన మున్సిపల్ పాలకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతరం కృషి చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. సోమవారం రోజున శంకర్పల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన మొదటి కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అంతకుముందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో నిర్వహించిన 5కే రన్ కు ఎమ్మెల్యే కాలె యాదయ్య జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతనంగా గెలిచిన కౌన్సిలర్లు అందరూ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. వార్డులో కావలసిన మౌలిక సదుపాయాలకు కృషి చేయాలని అన్నారు. మున్సిపల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతి కౌన్సిలర్ కు సమాన నిధులు ఇస్తూ ప్రతి వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజులకు గాను వివిధ అభివృద్ధి పనులకు రూ. 21.80 లక్షల రూపాయలకు కౌన్సిల్ సమావేశంలో ఆమోదం తెలిపారు. మున్సిపల్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు గాను రూ. 25 లక్షల రూపాయలకు కౌన్సిల్ సమావేశంలో ఆమోదం తెలిపారు. పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కు సంబంధించిన దుకాణ సముదాయాలకు కొన్ని సంవత్సరాల నుండి అతి తక్కువ కిరాయిలతో ఉండటంతో, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వాటి కిరాయిల పెంపు విషయంపై కౌన్సిల్ సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యోగేష్, వైస్ చైర్మన్ జూలకంటి శ్వేత, కౌన్సిలర్లు దండు రాజేశ్వర్, ఆనంద్ రావ్, బి. సంధ్యారాణి, గుండా గిరిజా,మణికొండ లలిత, బానూర్ కృష్ణ, ఉషా కిరణ్, ప్రశాంత్, అఖిలా, గణేష్, వసంత, ఫైముదా బేగం, అశోక్, మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుట్టంపల్లిలో 10 లక్షల రూపాయలతో విఓ భవనం మంజూరీ

**- గ్రామ సర్పంచ్ ఈరాని జంగయ్య ఆధ్వర్యంలో భూమి పూజా - ముఖ్య అతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు**



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:9): మండల పరిధిలోని గుట్టం పల్లి లో సోమవారం నాడు ఉదయం గ్రామ సర్పంచ్ ఈ రని జంగయ్య ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు నూతనంగా మంజూరైన మహిళా సమాఖ్య బిల్డింగ్ కు భూమిపూజ చేశారు. సర్పంచ్ జంగయ్య మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక తో ప్రజల వద్దకే ప్రభుత్వం వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకు నీ వారి వారి సమస్యలను అక్కడనే పరిస్కరించేవిధంగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకే 99 రోజుల ప్రణాళిక అని ఆయన అన్నారు. మన ప్రభుత్వ రంగ సంస్థల చైర్మెన్ షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరన్న చొరవతో ఈమహిళా సమాఖ్య బిల్డింగ్ లు కానీ సి సి రోడ్లు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన లు వివిధ అభివృద్ధి పను లు మంజూరీ చేయడం జరిగింది అని సర్పంచ్ జంగయ్య తెలిపారు గల్లిరొడ్ల లో పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని ఆయన అన్నారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో గ్రామాల్లో సైతం ఎలాంటి అభివృద్ధి పనులు జరుగలేదని ఆయన అన్నారు. నీళ్ళు నిధులు నియామకాలు జరుగుతాయి అని మన రాష్ట్రం కోసం ఎంతో కృషి చేశామని ఆయన గుర్తు చేశారు. కానీ ఆ పది సంవత్సరాలుగా పాలించిన బి ఆర్ ఎస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని ఆయన తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు కానీ మహిళలకు ఉచిత అర్ టి సి బస్సులలో ఫ్రీ, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల విద్యుత్ సరఫరా చేస్తున్న ట్టు, పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారని ఆయన అన్నారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తారని ఆయన తెలిపారు. లబ్ధిదారులు దరకాస్తుచేసుకొని ఇందిరమ్మ ఇళ్లు పొందాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంద్రా నగర్ మాజీ ఎం పి టి సి బండి లక్ష్మి నారాయణ, పంచాయతీ కార్యదర్శి , ఉప సర్పంచ్ రజనీ కాంత్ గౌడ్, జిల్లే ల బిమయ్య, దేవేందర్ గౌడ్, ఈ రని చిన్న చెన్నయ్య, ఈ రని గోపాల్, మాజీ ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, వీరన్న పెట్ సలీమ్, గ్రామ బి సి సేన అధ్యక్షుడు పెద్ద కుర్వ రమేశ్, మామిడి పల్లి నర్సింహులు, వార్డు సభ్యులు, పెద్ద ఏలికి చర్ల శ్రీ సైలం, ఉప్పరి అంజయ్య, అమృతం దామోదర్, గ్రామ పెద్దలు వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

NOTICE
**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-IV JUDICIAL MAGISTRATE OF FIRST CLASS MEDCHAL MALKAJGIRI DISTRICT, AT : MEDIPALLY**
O.S. No 1437 OF 2025
BETWEEN:
Smt. Kalavati and others ...Plaintiffs
A N D
The Tahsildar and another . ..Defendants
To
All concerned.
Please take notice that the above-named Petitioners filed above suit against all concerned and another for issuance of Legal Heir Certificate to Plaintiffs who are legal heirs of late Ram Narayan died The said case stands posted to 17-04-2026 for objections if any from all concerned.
Therefore, make it to be convenient to present at 10.30 A.M. on 17-04-2026 before the Hon'ble Principal Junior Civil Judge-cum-IV Judicial Magistrate of First Class Medchal Malkajgiri District at Medipally with your objections or claims if any. Failing which the matter will be heard and decided in your absence as per the records available on record.
Hence this Notice.
(BY ORDER OF THE COURT)
**E. SHUBAVATHI**
Advocate

సూర్య
www.suryaa.com



## ప్రజావాణికి 289 దరఖాస్తులు

**మొదటిపేజీ తరువాయి...**

పెండింగ్ ఫైల్స్ అన్నియు క్లియర్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. వారంలోపు అన్ని పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి, గత వారం అందిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించినవి, ఇంకా పెండింగ్‌లో ఉన్నవి పూర్తి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను స్పష్టమైన నమూనాలో సమర్పించాలని ఆదేశించారు.అనంతరం 99 రోజుల ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, గ్రామ పంచాయతీ, మండల, మున్సిపాలిటీ , జిల్లా స్థాయిలో రోజువారీ షెడ్యూల్ ప్రకారం ప్రజలు,ప్రజా ప్రతినిధులు కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. ప్రతి రోజూ చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు , వివరాలను కార్యక్రమం అనంతరం జిల్లా అధికారుల వాట్సాప్ గ్రూపులో అప్లోడ్ చేయాలని, ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, రెవెన్యూ అదనపు కలెక్టర్ రాజేశ్వరి, జడ్.పి.సి. ఈ .ఓ ,సుదీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ , వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచలను పాటించాలి

**మొదటిపేజీ తరువాయి...**

పంటలు సాగు చేస్తే అధిక లాభాలు పొందవచ్చని చెప్పారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా.కృష్ణ, దిలీప్‌కుమార్ మాట్లాడుతూ.... పండ్లు, పూల, కూరగాయాల పంటలు సాగు చేస్తే మంచి లాభాలు వస్తాయన్నారు. నానో యూరియా, నానో డీఏపీ ఎరువులను సరైన మోతాదులో పిచికారి చేస్తే పంటల ఎదుగుదల మెరుగుపడడంతో పాటు ఎరువుల ఖర్చులు తగ్గుతాయన్నారు. పర్యావరణానికి హానీ కలగకుండా పంటల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. చేవెళ్ల ఏడీఏ సురేష్‌బాబు మాట్లాడుతూ.... చిరుధాన్యాల సాగులో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కాసుల రాముగౌడ్, ఏవో శంకర్‌లాల్, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, సోసైటి మాజీ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, ఏవోలు బాలకోటేశ్వర్‌రావు, రమ్య, ప్రతిభ, మౌనిక, వరుణ్‌కుమార్, రైతులు తదితరులు ఉన్నారు.

## ఆడపిల్ల చదువుకుంటేనే సమాజం అభివృద్ధి





**మొదటిపేజీ తరువాయి...**

ముందుకు వస్తే సమాజంలో సానుకూల మార్పులు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఆడపిల్లల విద్యకు కుటుంబాలు ప్రాధాన్యం ఇవ్వాలని సూచిస్తూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఐ. విజయకుమారి, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి జి. వినోద్, డీఆర్‌డీఓ సాంబశివరావు, జిల్లా యువజన, క్రీడల అధికారి దామోదర్ రెడ్డి, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ సుగుణాబాయి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అజేయలక్ష్మి, మేడ్చల్ డిపో ఏఈ స్నేహలత, టీజీవోఏ ప్రధాన కార్యదర్శి కురుమూర్తి, జాయింట్ సెక్రటరీ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహిళా వ్యవస్థాపకులు, మహిళా సంఘాల ప్రతినిధులను ముఖ్య అతిథి చేతుల మీదుగా సన్మానించారు. అలాగే చెస్, క్యారం, లెమన్ – స్పూన్, స్పీడ్ వాకింగ్, రన్నింగ్, టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ చెయిర్స్ వంటి క్రీడా పోటీలలో విజేతలైన మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

# ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**మొదటిపేజీ తరువాయి...**

వైద్యశిబిరంలో ప్రజలు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న 33 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది, ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఎల్లవేళలా వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు ఎమ్మెల్యేను కోరారు. తొందరలోనే 24 గంటల వైద్యసేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చూస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో జరుగుతున్న అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొజ్జం సంతోష, వివిధ గ్రామాల సర్పంచ్‌లు భాస్కర్‌గౌడ్, సురేష్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, సువర్ణ, భాస్కర్, డిప్యూటి డిఎంహెచ్‌ఓ విజయలక్ష్మి, డాక్టర్ నివేదిత, తాసీల్దార్ రాజేందర్‌రెడ్డి, ఇంచార్జ్ ఎంపిడిఓ రవించంద్రకుమార్‌రెడ్డి, సీఐ నరహరి, ఏఎంసీ డైరెక్టర్ కరుణాకర్, మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, నాయకులు శ్రావణ్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అనసూయమ్మ, రమణగౌడ్, పర్వతాలు, రావుల పెంటయ్య, భాస్కర్‌రెడ్డి, ఇబ్రహీం, శ్రీనాథ్, సురేష్, భీమయ్యలతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

# వికలాంగుల సంక్షేమానికి అన్ని వేళలా కృషి

**మొదటిపేజీ తరువాయి...**

సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ట్రైసైకిళ్లు 56, వీల్ సైకిళ్లు 14 పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మను చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,.. దివ్యాంగులకు శారీరక పరిమితులు ఉన్నప్పటికీ మానసిక ధైర్యంతో ముందుకు సాగితే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని అన్నారు. మానసిక ధైర్యం ఉంటే అవకలనం అడ్డంకి కాదని, అన్ని రంగాల్లో దివ్యాంగులు రాణించాలని ఆకాంక్షించారు. స్వయం ఉపాధి, చిన్న వ్యాపారాలు, స్టార్టప్‌లు ప్రారంభించేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. దివ్యాంగుల పిల్లల విద్యాభ్యాసం, కెరీర్ నిర్మాణం కోసం కెరీర్ కౌన్సెలింగ్, స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు వంటి అవకాశాలను కల్పించి వారు వివిధ రంగాల్లో రాణించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈసారి వీల్ చైర్లు, ట్రైసైకిళ్లు అందని వారికి తదుపరి విడతలో తప్పకుండా అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, వీల్ చైర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా సంక్షేమ అధికారి శారద, మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్ ప్రకాష్, అల్వాల్ తహసీల్దార్ రాములు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ సఖీ సెంటర్‌ను పరిశీలించి అక్కడి సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.

## అంబేద్కర్ జయంతి కోసం అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి

- జై భీమ్ యూత్ యువజన సంఘం ప్రతినిధుల వినతి.
- అధికారులకు వినతి పత్రం అందజేసిన యూత్ లీడర్స్.


**తాండూర్ మేజర్ న్యూస్ మార్చి (09)** తాండూరు నియోజకవర్గంలోని తాండూరు మండలం ఎల్మకన్య గ్రామంలో అంబేద్కర్ జయంతి పండుగని పురస్కరించుకొని సోమవారం నాడు గ్రామానికి చెందిన జై భీమ్ యూత్ యువజన సంఘం కమిటీ సభ్యులు సంబంధిత అధికారులకు గ్రామ సర్పంచుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జై భీమ్ యూత్ యువజన సంఘం కమిటీ సభ్యులు మాట్లాడుతూ వచ్చేనెల ఏప్రిల్ 14వ తేదీన అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించడం కోసంఅంబేద్కర్ ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని వారు కోరారు.ఇందుకుగాను ఎస్సీ కమిటీ హాలుకు పెయింట్ వేయించి.నేమ్ బోర్డ్ ఏర్పాటు చేయాలి.కరెంటు సప్లై తో పాటు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంబేద్కర్ జయంతి కోసం అన్ని ఏర్పాట్లకు శ్రీకారం చుట్టిందని ఇందులో భాగంగానే అధికారులు కూడా ముందుకు వచ్చి సజావుగా ఏర్పాట్లు చేయాలని కోరారు.సంబంధించి



వినతి పత్రం ఇచ్చిన వారిలో గ్రామ యువజన సంఘం అధ్యక్షులు అనంతప్ప, ప్రధాన కార్యదర్శి బ్యాగరి రాజు,అడ్వైజర్ బ్యాగరి కృష్ణకుమార్,వార్డు మెంబర్ శ్రీనివాస్ తోపాటు గ్రామానికి చెందిన పలువురు పెద్దలు యువకులు తదితరులు ఉన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత..

- బిఆర్ఎస్ యువ నాయకుడు వెంకట్



అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందిస్తున్న యువ నాయకుడు వెంకట్

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (మార్చి 09):** నిరుపేద కుటుంబాలకు ఆపత్కాలంలో అండగా ఉంటామని బిఆర్ఎస్ యువ నాయకుడు వెంకట్ అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపురంలో సోమవారం నిరుపేద కుటుంబానికి చెందిన చీపిరి మల్లమ్మ (90) అనారోగ్యంతో మృతి చెందింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న యువ నాయకుడు వెంకట్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పిస్తూ అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా గ్రామంలో ప్రతి ఒక్కరిని ఆపదలో ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బొక్క హనుమంతు, స్థానిక నాయకులు దయ్యాల మల్లేష్, చిన్న బిజ్జారం రాములు, చీపిరి శ్రీనివాసు, చీపిరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక పై అత్యాచారం నిందితుడు రిమాండ్

**మోమిన్పేట,మేజర్ న్యూస్ (మార్చి 09):** ఒక మైనర్ బాలిక పైన అత్యాచారం చేసే గర్భవతి ని చేసిన సంఘటన మోమిన్ పెట్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలో నివసించే ఒక మైనర్ బాలిక ఏడవ తరగతి విద్యార్థి ని గత సంవత్సరం దీపావళి సెలవుల సమయంలో హాస్టల్ నుండి ఇంటికి వచ్చి అనంతరం ఇంటి వద్దే ఉంటుంది. ఇటీవల అస్వస్థతకు గురి కాగా స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా వైద్యుల పరీక్షలు నిర్వహించి ఆమె గర్భవతి అయినట్లు తెలిపారు.అనంతరం కుటుంబ సభ్యులు విచారణ చేయగా వారి నివాసానికి సమీపంలో అద్దె ఇంట్లో నివసిస్తున్న వ్యక్తి మైనర్ బాలికను మోసం చేసి ఆమెపై అనుచితంగా ప్రవర్తించినట్లు తెలిసింది . సమాచారం ఆధారంగా పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా సయ్యదల్లిపుర్ గ్రామానికి చెందిన ఉ ద్దల మాణిక్యం(25) అని గుర్తించబడింది.ఇట్టి కేసులో జిల్లా ఎస్పీ స్నేహ మె హ్ర డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో సీఐ జి వెంకట్ సిబ్బందితో ప్రత్యేక చర్యలు చేపట్టి నిందితుడిని ఈనెల 9 సోమవారం అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. కేసుకు సంబంధించి మరింత దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా సిఐ.జి వెంకట్ మాట్లాడుతూ... మైనర్ బాలికల భద్రత విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని పిల్లల హాస్టల్ పాఠశాలలకు వెళ్లే సందర్భాల్లో వారి రాకపోకలపై తగిన పర్యవేక్షణ చేసి అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమీప పోలీస్ స్టేషన్ కు లేదా 100 ద్వారా సమాచారం అందించాలన్నారు. పిల్లలపై జరిగే అన్యాయాల విషయంలో చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు..

సూర్య
www.suryaa.com
మంగళవారం
10 మార్చి 2026

# రైతుసంఘాలు, మహిళాగ్రూపులకు 40శాతం రాయితీపై డ్రోన్ యంత్రాలు

▶▶ ఏడిఏ, ఏఓల ఆధ్వర్యంలో రైతులకు డ్రోన్ యంత్ర పనితీరుపై క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమం

▶▶ ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న డ్రోన్ యంత్రాలను రైతులు, మహిళా గ్రూపులు సద్వినియోగం చేసుకోవాలి : ఇర్విన్ ఉపసర్పంచ్ గాదెమోని దళపతిగౌడ్






మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 09): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రయోజనార్థం, వ్యవసాయరంగ బలోపేతానికి పెద్దపీట వేస్తున్నట్లు ఇర్విన్ ఉపసర్పంచ్, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లి అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ అన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులకు వ్యవసాయశాఖ ద్వారా ఎప్పటికప్పుడు వివరిస్తూ వ్యవసాయానికి సంబంధించిన యంత్రాలను రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈమేరకు ఆమనగల్లు వ్యవసాయ సహాయ సంచాలకురాలు శోభారాణి, మాడ్గుల మండల వ్యవసాయశాఖ అధికారిణి అరుణకుమారి వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో సోమవారం రైతులకు డ్రోన్ యంత్ర పనితీరుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రోన్స్ యంత్రం వినియోగం, వ్యవసాయంలో దానిపాత్ర, డ్రోన్స్ గురించి అధికారులు రైతులకు అవగాహన కల్పించి రైతులు డ్రోన్ ద్వారా నానో యూరియా, వేప నూనె, ఇతర క్రిమిసంహారక మందులు త్వరితగతిన ఎలా పిచికారి చేసుకోవాలో చూపించారు. ఈ సందర్భంగా ఏడిఏ, ఏఓలు మాట్లాడుతూ డ్రోన్స్ యంత్రాలను ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా 40% సబ్సిడీపై రైతు సంఘాలు, మహిళా గ్రూపులకు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. డ్రోన్ పనితీరుపై క్షేత్రప్రదర్శన అనంతరం ఉపసర్పంచ్ దళపతిగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా అందిస్తున్న రాయితీ యంత్రాలను రైతులు, మహిళా రైతులు సద్వినీయోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇర్విన్ వార్డుసభ్యులు పల్లేటి రాములు, పల్లెటి రాములు, బావండ్లపల్లి నరేష్, రాజమోని అర్పిత, దామర్ల మౌనిక, గోరెటి అరుణమ్మ, ఎరుకలి సత్యవతి , ఆర్కంటి కిరణ్, జడ్డు దివ్య, వ్యవసాయ విస్తరణాధికారిణి ప్రియాంక, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యుల కీలకం : ఎంపీడీవో సరిత



కందుకూరు, మేజర్‌న్యూస్(మార్చి 09): గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యులు ఎంతో కీలకమని ఎంపీడీవో సరిత అన్నారు. నూతనంగా ఎన్నికైనా 10 గ్రామాల పంచాయతీల 100 మంది వార్డు సభ్యులకు 5 రోజుల శిక్షణలో భాగంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. వార్డు సభ్యులకు పంచాయతీరాజ్ వ్యవస్థ కీలకమైన బాధ్యతలు అప్పజెప్పిందన్నారు. వార్డుల్లో సమస్యలు గుర్తించి పరిష్కరించడంలో చురుగ్గా వ్యవహరించాలని సూచించారు.ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరేలా కృషి చేయాలన్నారు. పంచాయతీ రాజ్ చట్టం, గ్రామ సభల నిర్వహణ,ఆర్థిక వ్యవహారాలు, అభివృద్ధి పథకాల అమలు,రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై వార్డు సభ్యులకు శిక్షణ ద్వారా అవగాహన కల్పిస్తామని చెప్పారు. వార్డు సభ్యులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



# క్రమశిక్షణ, పట్టుదలతో చదవాలి : చేవెళ్ల ఏసీపీ కిషన్

▶▶ అన్నిదానాల కన్నా విద్యాదానం గొప్పంది : బిత్తిరి సత్తి ▶▶ సంస్కృతి స్కూల్‌లో ముగిసిన క్రీడాపోటీలు ▶▶ పోటీలో ప్రతిభ చాటిన విద్యార్థులు






చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి09): క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని చేవెళ్ల ఏసీపీ కిషన్ అన్నారు. న్యూ ఈడెన్ గ్రూప్ స్కూల్స్ ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన శివారులోని సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో రెండు రోజుల పాటు జరిగిన క్రీడాపోటీలు సోమవారం ముగిశాయి. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఏసీపీ కిషన్ బహుమతులు అందజేశారు. అంతకుముందు 2వ రోజు జరిగిన క్రీడాపోటీలో సినీనటుడు, యాంకర్ రవికుమార్(బిత్తిరి సత్తి), కౌన్సిలర్ దావల్గారి గోపాల్‌రెడ్డిలు పాల్గొని క్రీడాకారులను ఉత్తేజపరిచారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.... విద్యార్థులు చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని, టీవీలు,సెల్‌ఫోన్‌లంటూ సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. అనంతరం సినీనటుడు, యాంకర్ రవికుమార్(బిత్తిరి సత్తి), కౌన్సిలర్ దావల్గారి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.... అన్ని దానాల కన్నా విద్యాదానం గొప్పదన్నారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి క్రీడలు ఎంతో కీలకమన్నారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృడత్వాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించినప్పుడే గుర్తింపు ఉంటుందన్నారు. ఈపోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను చాటారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అత్తెల్లి శశిపాల్‌రెడ్డి, ప్రిన్సిపల్ రెహానా, సుకన్య, డైరెక్టర్లు గాలయ్య, సుజాత, రఘుపతిరెడ్డి, నర్సింలుగౌడ్, మహేందర్‌రెడ్డి, నిరంజన్‌బాబు, పామెన మాజీ ఉపసర్పంచ్ బ్యాగరి విజయ్, చేవెళ్ల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గౌండ్ల యాదగిరి, నాయకులు ఎర్ర గోపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి :సర్పంచ్ దేవేందర్‌నాయక్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి9): గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గంగారం సర్పంచ్ మునావత్ దేవేందర్ నాయక్ అన్నారు. సోమవారం మండ లంలోని గంగారం అనుబంధమైన గ్రామ మైలార్‌బాయి తండాలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ..గ్రామంలో ఏలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకుస్తే పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేందర్, వార్డు సభ్యులు దేవా,పద్మ,కె రజిత,ఎం రవి, ఎం లావణ్య,ఎం జ్యోతి ఎం ధర్మ,ఎం మోహన్, శ్రీను,పంచాయితి కార్యదర్శి నవీన్ యాదవ్ ,శ్రీనివాస్, గణపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి




మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి 9): బిసిలు ఎదుర్కొంటున్న సమస్యల పై ప్రభుత్వం స్పందించాలని బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య అన్నారు.సోమవారం మండల తహాశీల్దార్ కార్యాలయంలో అధికారులకు బిసి సమస్యలపై స్పందించాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బిసిలకు జనాభా ప్రతిపాదికను బడ్జెట్ కేటాయించాలని కోరారు.బిసిలు అన్ని రంగాల్లో ఉన్నప్పటికి వెనకబడిన వారుగానే మిగిలి పోయారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాపోలు రమేష్,అధ్యక్షుడు బ్రహ్మాచారి,దేవేందర్‌గౌడ్,చాకలి కుమార్,రామచంద్రయ్య,యాదయ్య,చంద్రయ్య,పోచయ్య,కాళిదాసు,సిహెచ్ రామస్వామి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## యునైటెడ్ వే ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం



గండిపేట్ మేజర్ న్యూస్ (మార్చ్ 09) నార్సింగి సర్కిల్ పరిధిలోని లక్ష్మమ్మ దేవాలయానికి చెందిన అయ్యప్ప స్వామి భవనం లో సోమవారం యునైటెడ్ వే ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కౌన్సిలర్ కె. ఉషారాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ వే హైదరాబాద్ సంస్, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సోదర భావంతో ఇఫ్తార్ విందులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 09): ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్సీ మిర్జా రహమత్ బేగ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం జిహెచ్ఎంసి జల్ పల్లి సర్కిల్ షాహిన్ నగర్ లో మహేశ్వరం ఎంఐఎం అధ్యక్షులు అహ్మద్ సాది, జల్ పల్లి మాజీ చైర్మన్ అబ్దుల్లా సాది ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ కాలనీ ఎంఐఎం అధ్యక్షులు ఘనాటే రాజు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మిర్జా రెహ్మత్ బేగ్ మాట్లాడుతూ. రంజాన్ మాసం ముస్లింలకు పవిత్ర మాసమన్నారు. రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

## గ్రామభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

▸▸ ముజాహిద్ పూర్ సర్పంచ్ చంద్రభూపాల్ రావు



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (మార్చి 09):** గ్రామభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ముజాహిద్ పూర్ సర్పంచ్ చంద్రభూపాల్ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన99 రోజుల ప్రణాళికలో భాగంగా నాల్గవ రోజు కార్యక్రమంలో శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొల్లా అరుణ భీమయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ అనంతయ్య, టీపీసీసీ సోషల్ మీడియా భీమ్ భాస్కర్, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

▸▸ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

▸▸ కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్. ప్రశాంత్



**కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 9):** రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూర్ చేస్తుందని కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ అన్నారు. కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామానికి చెందిన ఈడిగి లక్ష్మి ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి సోమవారం వారు హజరై ప్రారంభించారు. పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు గడువు లోపు నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు చందర్, భాస్కర్, సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్, ఉప సర్పంచ్ నరేందర్, అప్పాయిపల్లి, కస్తూర్‌పల్లి సర్పంచ్‌లు వెంకటయ్య, లక్ష్మణ్‌గౌడ్, మాజీ సర్పంచ్ మొగులయ్య, శేఖర్‌గౌడ్, వార్డు సభ్యులు మోహన్, సాయిలు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ జనార్ధన్, మహేశ్, మాసప్ప తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఉదయ్ రెడ్డి



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 09)**: విద్యార్థులు పరీక్షల సమయంలో ఆందోళన చెందకుండా లభించే సమయాన్ని సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని శ్రీ రాజమాత ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్ రెడ్డి సూచించారు. ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని అన్నోజిగూడ, ఎదులాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, జ్యామెట్రీ బాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పై చదువుల కోసం శ్రీ రాజమాత ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు. గణితంలో 10కి 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.5 వేల నగదు బహుమతి అందజేస్తామని చెప్పారు. అన్ని సబ్జెక్టుల్లో 10కి 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ చదువులకు ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ మనోజ్ రెడ్డి, టీం సభ్యులు పూజిత్ కుమార్, సామ్రాట్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విధులు బాధ్యతలపై వార్డు సభ్యులకు అవగాహన కలిగి ఉండాలి

▸▸ 308 మంది వార్డు సభ్యులకు 165 మంది వార్డు సభ్యులు హజరు

▸▸ ఐదు రోజుల పాటు జరుగు శిక్షణలో ప్రతి వార్డు సభ్యుడు హజరుకావాలి

▸▸ ఎంపీడీఓ రతన్‌సింగ్ – తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్

▸▸ డిజిటల్‌పై అవగాహన కలిల్పంచిన ట్రైనర్స్



పెద్దేముల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ రతన్‌సింగ్



వార్డు సభ్యులకు శిక్షణ ఇస్తున్న ట్రైనర్స్

**పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి -09):** తెలంగాణ పంచాయతి రాజ్ చట్టం 2018 యాక్టు ప్రకారం గ్రామ పంచాయతి వార్డు సభ్యులకు విధులు, బాద్యతలపై అవగాహణ కలిగి ఉండాలని పెద్దేముల్ ఎంపీడీఓ రతన్‌సింగ్, తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ అన్నారు. సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని మండల రైతు వేధిక, మండల పరిషత్, ఐకేపీ భవనంలో మూడు గ్రూపులుగా వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు. వార్డు సభ్యులకు విధులు, వారి పాత్ర , గ్రామ పంచాయతీలల్లో గ్రామ అభివృద్ధి పనులపై తీర్మాణం ఏలా చేయాలన్న దానిపై అవగాహణ కల్పించారు. తడి- పోడి చెత్త పై అవగాహణ కలిగి ఉండాలన్నారు.డిజీటల్ పై శిక్షణ ఇచ్చారు.ఈ నెల 9 తేది నుండి ఐదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఉంటుందని ప్రతి గ్రామ పంచాయతి నుండి వార్డు సభ్యులు శిక్షణకు తప్పకుండా హజరుకావాలన్నారు. ట్రైనర్ ఆఫ్ ట్రైనింగ్ (టీఓటి) అధికారులు రమేష్, కిషన్‌రెడ్డి, రేవన్‌గౌడ్, విజయరాణి, వెంకటయ్య, శ్రీనివాస్, మల్లేశ్ గౌడ్, నరేందర్‌రెడ్డి, రాంచెంద్రయ్య, వెంకటయ్యతో పాటు పలువురు



ట్రైనర్‌లు వార్డు సభ్యులకు విధులు, వారి బాద్యతలపై శిక్షణ కల్పించారు. గ్రామ పంచాయతీలు అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే విధులపై ముఖ్యంగా అవగాహణ కలిగి ఉండాలన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ అభివృద్ధి కోసం మంజురు చేస్తున్న నిధులు, ఏలా ఖర్చు పెట్టాలి, తీర్మాణం ఏలా చేయాలన్న దానిపై కూడ అవగాహణ కలిగి ఉండాలన్నారు. 2018 తెలంగాణ పంచాయతి రాజ్ యాక్టు ప్రకారం ప్రభుత్వం వార్డు సభ్యులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఐదు రోజుల పాటు జరుగు శిక్షణ కార్యక్రమంలో ప్రతి వార్డు సభ్యుడు తప్పకుండా హజరుకావాలన్నారు.

**308 వార్డు సభ్యులకు 165 మంది హజరు ...**

పెద్దేముల్ మండలంలో మొదటి రోజు జరిగిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమంలో మండలంలోని మొత్తం 38 గ్రామ పంచాయతీలల్లో 308 మంది వార్డు సభ్యులు ఉండగా సుమారు 165 వార్డు సభ్యులు శిక్షణకు హజరైనట్లు ఎంపీడీఓ రతన్‌సింగ్ తెలియచేశారు. మిగిత నాలుగు రోజులు జరిగే శిక్షణ కార్యక్రమంలో మొత్తం వార్డు సభ్యులు హజరయ్యేల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ప్రజావాణి అర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలి

▸▸ అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

▸▸ హౌజింగ్ శాఖకు అధికంగా దరఖాస్తులు- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని అధికారులకు సూచన



ప్రజావాణిలో అర్జీలను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్, డిఆర్వో

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 09)**: ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేసి జాప్యం లేకుండా సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను డీఆర్ఓ (ఇన్‌చార్జి) చంద్రావతితో కలిసి అదనపు కలెక్టర్ మొత్తం 99 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,... సోమవారం రోజు హౌజింగ్ శాఖకు అధిక సంఖ్యలో 33 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజలు ఎంతో వ్యయప్రయాసలతో తమ సమస్యలను పరిష్కరించాలనే నమ్మకంతో ప్రజావాణికి వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత అధికారులందరిపై ఉందని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని, దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని సూచించారు. తిరస్కరించాల్సిన దరఖాస్తుల విషయంలో కూడా తిరస్కరణకు గల కారణాలను అర్జీదారులకు తప్పనిసరిగా స్పష్టంగా వివరించాలని అధికారులకు తెలిపారు. అలాగే స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను వెంట వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని



ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న సంబంధిత శాఖల అధికారులు

సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




▸▸ మహిళలను ఘనంగా సన్మానించిన మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి

▸▸ మహిళలందరికి క్రీడా పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేత

## మేడిపల్లిలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 09): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లి లో మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలతో పాటు ప్రత్యేకంగా మహిళామనుల కోసం క్రీడలు నిర్వహించారు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేసి మహిళా సోదరిమనులకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంధ్య, రాజేశ్వరి, శోభా, లక్ష్మి, రమాదేవి, లక్ష్మి,భారతి, నళిని, అనూష,రజిత,చందన, సారిక,మల్లేశ్వరి, సరస్వతి మరియు విహారిక,శ్రీ సాయి నగర్,సాయి హిల్స్,క్రాంతి కాలనీ ల మహిళలు, కాలనీ ల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం





కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 09): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో కొనసాగుతుంది. కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాలలో ఈ వేస్టేజ్ సేకరణ, పీపీవి నిర్వహణ,డపింగ్ యార్డులను సందర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సరిత,ఎంపీవో గీత, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ హయాంలోనే ఎస్సీల సమగ్రాభివృద్ధి

▶▶ ఎస్సీలు, నిరుపేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం ▶▶ ఈనెల 12న టిపిసిసి ఎస్సీసెల్ చైర్మన్‌గా కవ్వంపల్లి సత్యనారాయణ ప్రమాణస్వీకారోత్సవం ▶▶ ముఖ్య అతిధులుగా హాజరుకానున్న సి.ఎం రేవంత్‌రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌లు : కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జింకల భాస్కర్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 09): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే ఎస్సీల సమగ్రాభివృద్ధి సాధ్యపడుతుందని మాడ్గుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ జింకల భాస్కర్ అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా మూడు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణ అంశాన్ని సమర్ధవంతంగా అమలుచేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ఎస్సీసెల్ చైర్మన్‌గా మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఇటీవలే నియమితులయ్యారని, ఆయన పదవీ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాన్ని ఈనెల 12న గాంధీభవన్‌లో ఆడంబరంగా నిర్వహించనున్నట్లు వివరించారు. ఈనెల 12న గాంధీభవన్‌లో మధ్యాహ్నం 3గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేస్‌కుమార్‌గౌడ్‌లు ముఖ్య అతిధులుగా హాజరవుతారని జింకల భాస్కర్ వెల్లడించారు. టిపిసిసి ఎస్సీసెల్ చైర్మన్‌గా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పదవీ ప్రమాణస్వీకారోత్సవానికి జిల్లాలోని అన్ని మండలాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కాంగ్రెస్ ఎస్సీసెల్ నాయకులంతా తరలివచ్చి విజయవంతం చేయాలని భాస్కర్ కోరారు.

## ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికను సమర్ధవంతంగా అమలు చేయాలి : ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 09) : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి అధికారులకు ఆదేశించారు. మండల కేంద్రంలో పల్లె ప్రగతి పనులను ఆయన సోమవారం ఎంపీడీవో బాలశంకర్, తహసీల్దార్ ఎంవివి ప్రసాద్ తో కలిసి పరిశీలించారు. పల్లె ప్రకృతి వనం పార్కులో గడ్డి తొలగింపు, చెట్లకు పాదులు చేయడం వంటి పనులను పరిశీలించి, గ్రామ అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మానస వినయ్, ఉపసర్పంచ్ లింగం గౌడ్, మాజీ ఎంపీటీసీ ఎడ్మ నరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓం నగర్ కాలనీలో ఘనంగా మహిళా దినోత్సవం




గండిపేట్ మేజర్ న్యూస్ (మార్చ్ 09 కిస్మత్పూర్ డివిజన్ పరిధిలోని ఓం నగర్ కాలనీలో మహిళా దినోత్సవ వేడుకలను మన్నె వాసవి నవీన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి నవీన్ ముదిరాజ్ మాట్లాడుతూ.. నేటి ఆధునిక ప్రపంచం లో మహిళలు అన్ని రంగాల్లో రాజకీయాల్లో, విద్యారంగలో వైజ్ఞానిక రంగంలో అనేక వివిధ రకాల ఉద్యోగాలతో పాటు ఇంటి బాధ్యతను కూడా నిర్వహిస్తూ ముందుకు సాగడం చాలా గొప్ప విషయం అన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరికీ ఆమె శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో శిరీష,శశికళ, వనజ,రాధమ్మ,భారతి, శోభా బాయ్,ఊర్మిళ, విమల, లావణ్య,అంజలి,నీలా, సుజాత, హారిక,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి పశువులకు ఉచిత గాలికుంటువ్యాధి నివారణ టీకాలు పంపిణీ



## రైతులు, పాడిరైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : డాక్టర్ శంకర్‌యాదవ్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 09): ఆవులు, గేదెల్లో సోకే గాలికుంటు వ్యాధినివారణకై మాడ్గుల మండలంలో ఈనెల 10 నుండి ఏప్రిల్ 9వ తేది వరకు రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధకశాఖ ద్వారా ఉచిత టీకాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఇర్విన్, మాడ్గుల పశువైద్యులు డాక్టర్ శంకర్‌యాదవ్ తెలిపారు. మాడ్గుల, ఇర్విన్ పశువైద్యకేంద్రాలకు చెందిన రెండు బృందాలు మండలంలోని గ్రామాలకు చేరుకొని ఆవులు, గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల పాడి రైతులు, పశుపోశకులు, రైతులంతా సద్వినియోగం చేసుకొని తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని డాక్టర్ శంకర్‌యాదవ్ కోరారు.

# తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు

## -11వ వార్డు కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి09): వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు 11వ వార్డు కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు బాలాజీనగర్, గణేష్‌నగర్, శాంతినగర్ కాలనీలో గత కొన్ని రోజులుగా నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి నీటి సమస్య తీర్చేందుకు చేవెళ్ల పుష్కరిణి సమీపం నుంచి కొత్త పైపు లైన్ పనులను సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వేసవి సమీపిస్తుండటంతో 11వ వార్డులో నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వార్డు ప్రజలకు ఏ అవసరాలున్న తీరుస్తానని చెప్పారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మహిళా సాధికారత హక్కులపై అవగాహన పెంచుకోవాలి

### -ఎస్‌జీటీ చేవెళ్ల మండల అధ్యక్షురాలు అనసూయ




చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి09): మహిళా సాధికారత హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంచుకోవాలని ఎస్‌జీటీ చేవెళ్ల మండల అధ్యక్షురాలు అనసూయ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని చేవెళ్ల పట్టణ కేంద్రంలో సోమవారం ఎస్‌జీటీ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... సమాజంలో మహిళలు కృషి, పట్టుదలతో వివిధ రంగాల్లో ముందంజలో నిలవాలన్నారు. ప్రధాన కార్యదర్శి లక్ష్మి మాట్లాడుతూ.... దేశ భవిష్యత్తు నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌జీటీ యూనియన్ అధ్యక్షులు వి.గణేష్, ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, మొయినాబాద్ మండల అధ్యక్షులు లాలయ్య, సీనియర్ మహిళా ఉపాధ్యాయులు శశికళ, కమల, విక్టోరియా తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులకు మాజీ కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నేతల ఆశీస్సులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 09): మాడ్గుల మండలం కొత్తబ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బొమ్ము లత, నాగయ్యయాదవ్ దంపతుల కుమార్తే మాన్విక వివాహం గణేష్‌యాదవ్‌తో ఆదివారం శ్రీలక్ష్మి సత్యనారాయణ గార్డెన్, తమ్మలోనిగూడెంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి మాడ్గుల మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, కొత్తబ్రాహ్మణపల్లి సర్పంచ్ దుగ్గింపూడి మర్రెడ్డి, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, పలువురు కాంగ్రెస్ నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు ముఖ్య అతిధులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా మాన్విక (కృష్ణవేణి) దంపతులతో పాటు ఆమె తల్లిదండ్రులను వారు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తబ్రాహ్మణపల్లి ఉపసర్పంచ్ బొమ్ము జోజియాదవ్, మాజీ సర్పంచ్ బొమ్ము బాలయ్య, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ రాజమోని రమేష్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు సత్యంయాదవ్, ఇంద్రారెడ్డి, బొమ్ము నాగయ్య, ఫాదర్ లూర్ధునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మెస్ బిల్లులు చెల్లించాలంటూ కళాశాల గేటు ముందు నిరసన

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 09)**: సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం ఏడాదిన్నరగా మెస్ బిల్లులు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తోందంటూ బాధితులు కళాశాల గేటు ముందు కుటుంబ సభ్యులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్ సర్కిల్ నారపల్లి సమీపంలోని సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం మెస్ బిల్లులు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తోందని బాధితుడు అచ్యుత్ రావ్ ఆరోపించారు. ఈ మేరకు కళాశాల గేటు ముందు కుటుంబ సభ్యులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్‌లో నివసించే బాలికల, బాలుర విద్యార్థులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం మరియు సాయంత్రం భోజనం అందించేలా ఒక్కరికి రూ.100 చొప్పున యాజమాన్యంతో ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. కొన్ని నెలల తర్వాత యాజమాన్యం మారడంతో విద్యార్థులకు అందించిన భోజనానికి సంబంధించిన బిల్లులు నెలనెలా చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కరెంట్ బిల్లు పేరుతో రూ.35 వేలు పట్టుకోవడం, సరైన కారణం లేకుండా బిల్లుల్లో కోతలు విధించడం జరుగుతోందన్నారు. ఒకసారి ఉదయం టిఫిన్‌గా ఇచ్చిన పులిహోర బాగోలేదని చెప్పి రూ.లక్ష వరకు కట్ చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం తమకు యాజమాన్యం నుండి సుమారు రూ.25 లక్షలు రావాల్సి ఉందని తెలిపారు. ఏడాదిన్నరగా ఆరోగ్య సమస్యలు ఉన్నా, తన కుమారుడికి రోడ్డు ప్రమాదం జరిగిన విషయాన్ని యాజమాన్యానికి తెలియజేసినా స్పందించలేదని వాపోయారు. ఉపాధి దొరుకుతుందని అప్పులు చేసి పెట్టుబడి



పెట్టామని, ఇప్పుడు వడ్డీలు కూడా చెల్లించలేని పరిస్థితి వచ్చిందన్నారు. యాజమాన్య కమిటీ సభ్యులను కలవడానికి కూడా సమయం ఇవ్వడం లేదని, తమకు న్యాయం చేయాలని కోరారు. బాధితులకు న్యాయం చేస్తాం : యాజమాన్య కమిటీ సభ్యులు ఇక ఈ విషయంపై కళాశాల యాజమాన్య కమిటీ సభ్యులు స్పందిస్తూ గతంలో బాధ్యతలు నిర్వహించిన కమిటీ సభ్యులే మెస్ డబ్బులు తీసుకున్నారని, వారు తమను మోసం చేశారని తెలిపారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వచ్చే సోమవారం బాధితులతో సంప్రదింపులు జరిపి సమస్యకు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## షెడ్యూల్డ్ కులాల నేషనల్ హాబ్ స్కీమ్స్ పైన అవగాహన కార్యక్రమం




**చౌడాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 09)**: చౌడాపూర్ మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో చౌడాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నేషనల్ ఎస్సీ ఎస్టీ హబ్ స్కీమ్స్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇండస్ట్రీస్ ప్రమోటింగ్ ఆఫీసర్ నారపాక ప్రవీణ్ కుమార్,రూపీ సంస్థ చైర్మన్ వేముల కృష్ణ మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించే పథకాలు ప్రతి మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకొని నిన్న వర్గాలలో ఉన్న యువత మరియు మహిళలు పారిశ్రామిక వేత్తలుగా రావాలని మహిళా సంఘాల సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈడీసీ మేనేజర్ ఆకుల వెంకట్,అసిస్టెంట్ మేనేజర్ దీక్షిత,ఏపీఎం బాలకృష్ణ, ఏఈఓ విశ్వనాథ్ మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యాలాల్ ఇంచార్జి ఎంపీడీవోగా కృష్ణారావు బాధ్యతలు స్వీకరణ



**యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 09)**: నూతనంగా ఇన్‌చార్జ్ ఎంపీడీవో కే. కృష్ణారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీఓ ) ఆయన విధుల్లో చేరి కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థంగా అమలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయడం, ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.మండలంలోని గ్రామపంచాయతీలు, అధికారులతో సమన్వయం కలిగి పనిచేసి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని కే. కృష్ణారావు తెలిపారు.

## వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ బాత్తుల శ్రీనివాసరెడ్డి



**దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (మార్చి 09)**: మండల కేంద్రంలో 40 లక్షలతో లక్ష లీటర్ల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ చేసిన సర్పంచ్ బత్తుల శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో వాటర్ సమస్య ఉండకుండా ప్రజలకు ఇంటింటికి నీరు అందించేందుకు లక్ష లీటర్లు వాటర్ ట్యాంక్ ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బోడి వెంకట్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు జంగం వీరన్న, ఉపసర్పంచ్ సావిత్రమ్మ ఆశప్ప.మాజీ ఉప సర్పంచ్ సరోజ కృష్ణ.ఏఈ శివ.గోపాల్.వార్డు మెంబర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 09)**: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు.

# బాలింతల సౌకర్యం కోసం "తల్లివడి" కేంద్రాలు ప్రారంభం

- ప్రజా ప్రదేశాల్లో తల్లులకు గోప్యతతో పాలిచ్చే సదుపాయం



తల్లి ఓడి కేంద్రాలను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 09)**: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో బాలింతలు తమ శిశువులకు సౌకర్యవంతంగా పాలు ఇవ్వడానికి ఏర్పాటు చేసిన "తల్లివడి కేంద్రాలు / మహిళా కియోస్కులు"ను ఆదివారం ప్రారంభించారు. జిల్లాలోని మేడ్చల్ బస్ స్టాండ్, మల్కాజిగిరి రైల్వే స్టేషన్ మరియు నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద ఈ తల్లివడి కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రజా ప్రదేశాల్లో బాలింతలు తమ శిశువులకు గోప్యతతో, సౌకర్యవంతంగా పాలు ఇవ్వడానికి ఈ కేంద్రాలు ఉపయోగపడనున్నాయి. ఈ సందర్భంగా మేడ్చల్ బస్ స్టాండ్ వద్ద అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మల్కాజిగిరి రైల్వే స్టేషన్ వద్ద డీఎల్‌ఎస్‌ఏ సెక్రటరీ రవీందర్, నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద ఎస్సీపీసీఆర్ సభ్యురాలు ఈ తల్లివడి కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ,... ప్రజా ప్రదేశాల్లో బాలింతలు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ తరహా తల్లివడి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బాలింతలు తమ శిశువులకు గోప్యతతో మరియు సౌకర్యవంతంగా పాలు ఇవ్వడానికి ఈ కేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. మహిళలు మరియు శిశువుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా బాలింతలు మరియు చిన్నపిల్లల తల్లులకు ఎంతో ఉపయోగకరమైన సదుపాయం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, సంబంధిత అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగులకు ముగ్గుల పోటీలు



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 09)**: వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళలకు రంగోలి, క్యారమ్స్, చెస్, లెమన్ స్పూన్, మరియు మ్యూజికల్ చైర్ పోటీలను జిల్లా యువజన క్రీడల అధికారి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొని గెలుపొందిన మహిళలకు రేపు జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో బహుమతులు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు.

## ఖాళీ బిందెలు, కుండలతో డిప్యూటీ కమిషనర్ కార్యాలయం ఎదుట ఆందోళన




**మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 09)**: మేడ్చల్ సర్కిల్ పరిధిలోని మేడ్చల్ పట్టణం, పూడూర్ కిష్టాపూర్ డివిజన్ ప్రాంతాల్లో ఏర్పడిన తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు, పట్టణ ప్రజలు సోమవారంవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. మేడ్చల్ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో ప్రజలు ఖాళీ బిందెలు, కుండలు పట్టుకుని కాలనీల్లో భారీగా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ కార్యాలయానికి చేరుకుని ఖాళీ బిందెలు, కుండలతో నిరసన వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలకు సరిపడా త్రాగునీటి సరఫరా చేయాలని డిప్యూటీ కమిషనర్ సుదాంషుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ,.. గత రెండు సంవత్సరాలుగా పట్టణ ప్రజలకు సరిపడా త్రాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇంకా ఎండాకాలం పూర్తిగా రాకముందే పట్టణంలో నీటి ఎద్దడి తీవ్రంగా నెలకొనడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి పట్టణంలోని అన్ని కాలనీలకు సరిపడా తాగునీటి సరఫరా చేయాలని, లేదంటే జలమండలి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## యాలాల మాజీ సర్పంచ్ పేరి నారాయణ రెడ్డి జ్ఞాపకార్థం రాగి జావ పంపిణీ



**యాలాల మేజర్ న్యూస్:(మార్చ్ 09)** మండల కేంద్రంలోని సోమవారం చలివేంద్రంలో కీర్తిశేషులు యాలాల మాజీ సర్పంచ్ పేరి నారాయణ రెడ్డి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు,యాలాల మండల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పేరి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేయడంలో తమ తండ్రి చూపిన మార్గాన్ని కొనసాగించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రంలో రాగి జావ పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి గొల్ల చందు, నర్సిములు, టైర్ పంచర్ రజాక్, చాన్ పాషా, గోవింద్, ఖాజా, పుల్లప్ప, బుగ్గప్ప తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికచింతన అలవర్చుకోవాలి

## మాజీ మంత్రి పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి


చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి09)ః ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికచింతన అలవర్చుకోవాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి అన్నారు. మండల పరిధిలోని కమ్మెటలో జరిగిన బీరప్ప జాతర ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... గ్రామాల్లో ఇలాంటి పండుగలు నిర్వహించుకోవడం వల్ల స్నేహసంబంధాలు మెరుగుపడుతాయన్నారు. ఆనవాయితీగా నిర్వహించే పండుగలను కులమతాలకతీతంగా జరుపుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికచింతన అలవర్చుకుంటే మనస్సు ప్రశాంతంగా ఉంటుందన్నారు. బీరప్పా ఉత్సవాల్లో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ హన్మంత్‌రెడ్డి, మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, నాయకులు కరుణాకర్‌రెడ్డి, జంగయ్య, తలారి యాదయ్య, బ్యాగరి అనిల్, వెంకటేష్, రాంప్రసాద్, చందు, శేరి రాజు, బ్యాగరి నర్సింలు, జైపాల్‌రెడ్డి, ఊరడి నర్సింలు, దండు సత్తి, కృష్ణ తదితరులు ఉన్నారు.



# ఆడ బిడ్డల వివాహలకు అర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

▶▶ కళ్యాణ లక్ష్మీ పథకంలో ఎవరైన డబ్బులు తీసుకుంటే చర్యలు ▶▶ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి





పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి -09) పేదింటి ఆడ బిడ్డల వివాహలకు ఆర్థిక సహాయం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో 67 మంది లబ్ధిదారులకు రూ.67లక్షల కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గోని మాట్లాడుతూ పెద్దేముల్, కోటపల్లి మండలాలకు చెందిన 67 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ , షాదీముభారక్ చెక్కులు అందచేయడం జరిగిందన్నారు.పేదింటి ఆడ బిడ్డల వివాహలకు ప్రభుత్వం అండగ నాలుస్తుందని తెలియచేశారు.అర్హులైన ప్రతి కుటుంబానికి కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందచేయడం జరుగుతుందన్నారు.దషల వారిగ గ్రామాలకు పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. పెద్దేముల్ గ్రామ పంచాయతికి ప్రత్యేక నిధులు మంజురు చేయాలని పెద్దేముల్ గ్రామ సర్పంచ్ దాసరి చాఇన్న నర్సిములు ఎమ్మెల్యేను కోరారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నిధులు మంజులైన వెంటనే ప్రతి గ్రామ పంచాయతికి నిధులు మంజురు చేయడం జరుగుతుందన్నారు.పేదలకు అందచేసిన కళ్యాణ లక్ష్మీ చెక్కులల్లో ఎవరైన డబ్బులు తీసుకున్నట్లు సమాచారం వచ్చిన, ఎవరైన పిర్యాదులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్, ఎంపీడీఓ రతన్‌సింగ్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సైమాన్, సీనియర్ అసిసేంట్ అవినాష్ ,కోటపల్లి ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్ ఆంజయ్య, నారాయణరెడ్డి, యువ నాయకుడు మైపాల్‌రెడ్డి వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గోన్నారు.ఆనంతరం ఎమ్మెల్యే లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందచేశారు.

# పెండింగ్ పైళ్లను త్వరగా పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి 09) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను కొనసాగిస్తూ కార్యాలయాలలో పెండింగ్ పైళ్లను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లాలోని శంషాబాద్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ శంషాబాద్‌లోని మున్సిపల్ కమ్యూనిటి హాల్ ను, బస్తి దవాఖాను సందర్శించి ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా అక్కడ చేపట్టిన పనులను పరిశీలించారు. బస్తీ దవాఖానకు వచ్చే వారికి అందిస్తున్న వైద్యం వివరాలు, మందుల వివరాలు డాక్టర్లను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బస్తీ దవాఖానలో చేస్తున్న రక్త పరీక్షలు, అందిస్తున్న వైద్య సేవలు, మందుల గురించి దవాఖానకు వచ్చిన వారిని అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు నిర్వహించిన వివరాలు రిజిస్టర్ నందు నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రతగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12వ తేదీ వరకు ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో 99 రోజుల పాటు కార్యచరణ అమలు చేయాలని, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న పైళ్లను పూర్తిగా పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వ శాఖల అధికారులు వారి పరిధిలోని అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి కార్యాలయంలో ప్రజపాలన ప్రగతి ప్రణాళిక పనులు పక్కాగా అమలు చేయాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ప్రతి కార్యాలయంలో అవసరమైన చోట ఏమైనా మరమ్మత్తులు,పెయింటింగ్ పనులు ఉంటే పూర్తి చేయాలని, ఎక్కడ ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని సూచించారు. రోజు వారీగా సేకరించిన తడి, పొడి చెత్తను సెగ్రిగేషన్ కేంద్రాలకు తరలించాలని, నీటి నిల్వలు లేకుండా, దోమలు పెరగకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. కలెక్టర్ వెంట శంషాబాద్ మున్సిపల్ జోనల్ కమిషనర్ చంద్రకళ, రాజేందర్ నగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లలితా దేవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలి

## మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనితా రామచంద్రన



వికారాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 09)ః ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యక్రమంలో భాగంగా 9.3.26వ తేదీన, మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనితా రామచంద్రన బాలసదనం పరిగి వికారాబాద్ జిల్లాను సందర్శించారు. బాలసదనం లో పరిశుభ్రత, పిల్లలు హాజరు, వసతులు, ఆహార పదార్థాల నాణ్యత, పరిశీలించి, తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిడబ్లుఓ, ఐసిపిఎస్, సీడీపీఓ పరిగి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కళ్లముందే ఎల్లంపేటలో అక్రమ నిర్మాణాలు

★ అధికారుల ప్రోత్సాహంతోనే యథేచ్ఛగా కట్టడాలు



మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 09)ః ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రాజబొల్లారం, ఘనాపూర్ తాండ గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు చేపడుతున్నారని ప్రజలు చెబుతున్నారు. రాజబొల్లారం, ఘనాపూర్ తాండ ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అనుమతులు తీసుకోకుండానే కమర్షియల్ షట్టర్లు, సుమారు 20 గదుల నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ స్థానిక వార్డు అధికారులకు అవి కనిపించకపోవడం ఆశ్చర్యంగా ఉందని స్థానికులు అంటున్నారు. స్థానిక అధికారుల అండదండలతోనే ఇక్కడ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు వాటి వైపు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు గుసగుసలాడుతున్నారు. అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు నిబంధనలు కఠినంగా ఉన్నప్పటికీ అమలు చేసే వ్యవస్థ సరిగా లేకపోవడంతో ప్రయోజనం కనిపించడం లేదని విమర్శిస్తున్నారు.ఎల్లంపేట మున్సిపాలిటీలో పూర్తిస్థాయి టౌన్ ప్లానింగ్ అధికారి లేకపోవడంతో వార్డు అధికారులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారం టౌన్ ప్లానింగ్ అధికారిదేనని చెబుతూ బాధ్యత తప్పించుకుంటున్నారని తెలిపారు. ఇకనైనా ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్ స్పందించి అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపి వాటిని అరికట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



బాధ్యత లు స్వీకరించిన నూతన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థ లు )ఉమా శంకర్ ప్రసాద్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా జడ్ పి సి ఇ ఓ సుధీర్. వికారాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 09)ః

## మహిళల సమస్యల పరిష్కారానికి “మహిళా జన సున్వాయి” కార్యక్రమం

- జిల్లా సంక్షేమ అధికారి శారద
- మహిళల ఫిర్యాదులను నేరుగా స్వీకరించనున్న జాతీయ మహిళా కమిషన్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 09):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మహిళల సమస్యలను ప్రత్యక్షంగా విని పరిష్కరించేందుకు జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో “మహిళా జన సున్వాయి” కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి శారద సోమవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 12వ తేదీన మల్కాజిగిరి పరిధిలోని నేరెడ్‌మెట్ వాయుపురి కాలనీలో ఉన్న రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జాతీయ మహిళా కమిషన్ చైర్మన్ విజయ రహత్కర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని ఆమె తెలిపారు. మహిళలకు సంబంధించిన వేధింపులు, కుటుంబ వివాదాలు, ఫిర్యాదులు మరియు ఇతర సమస్యలను నేరుగా విని పరిష్కారానికి చర్యలు తీసుకునే ప్రజా విచారణ కార్యక్రమమే “మహిళా జన సున్వాయి” అని ఆమె వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని మహిళలు తమకు సంబంధించిన సమస్యలు, ఫిర్యాదులు లేదా వినతులు ఉంటే స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని తెలియజేయవచ్చని ఆమె సూచించారు. మహిళల సమస్యలను ప్రత్యక్షంగా విని సంబంధిత శాఖల ద్వారా తగిన చర్యలు తీసుకునే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం మార్చి 12వ తేదీ మధ్యాహ్నం 12.00 గంటలకు నిర్వహించబడనున్నదని ఆమె పేర్కొన్నారు. జిల్లాలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను తెలియజేయాలని జిల్లా మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి శారద ఒక ప్రకటనలో కోరారు.

## మేడిపల్లి- పీర్జాదిగూడ ప్రజలకు జీరో బిల్ ఉచిత మంచినీరు అందించాలి

- బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పవన్ రెడ్డి వాటర్ వర్క్స్ అధికారులకు వినతి పత్రం అందజేసిన భాజపా నాయకులు





**మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చి 09):** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి (9), పీర్జాదిగూడ (10) డివిజన్ల ప్రజలకు జీరో బిల్ విధానంలో ఉచిత మంచినీరు అందించాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బండారు పవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఉదయం బీజేపీ నాయకులు వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ మేడిపల్లి డివిజన్ మేనేజర్ శివారెడ్డిని కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పవన్ రెడ్డి మాట్లాడుతూ,... ఇంతకుముందు పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మేడిపల్లి, పీర్జాదిగూడ, పర్వతాపూర్ ప్రాంతాలను ఇటీవల గ్రేటర్ సిటీలో కలిపారని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రజలకు అమలు చేస్తున్న విధంగానే ఈ ప్రాంతాల్లో కూడా జీరో బిల్ విధానంలో ఉచిత మంచినీరు అందించాలని డిమాండ్ చేశారు. అత్యధికంగా పన్నులు చెల్లిస్తున్న ప్రాంతాల్లో మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్లు ముందున్నాయని, ప్రజలకు ఉచిత మంచినీరు అందించడం అవసరమని పేర్కొన్నారు. అదేవిధంగా వాటర్ బిల్ పేరిట దమ్మీ కనెక్షన్లు ఇచ్చి మంచినీరు రాకపోయినా కొన్ని సంవత్సరాలుగా అడ్డగోలు బిల్లులు వేస్తూ ప్రజలపై భారం మోపడం సరికాదన్నారు. వెంటనే పాత బకాయిలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ జిల్లా కార్యదర్శి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ,.. మేడిపల్లి క్రాంతి కాలనీతో పాటు కొన్ని కాలనీలలో తాగునీటి పైప్‌లైన్‌లో డ్రైనేజ్ నీరు కలుస్తున్నట్లు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. వెంటనే కొత్త పైప్‌లైన్లు వేసి ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి వాటర్ వర్క్స్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గీతారామ్, డివిజన్ జనరల్ సెక్రటరీలు స్వరూప్ చంద్ర బాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు సుధాకర్ చారి, మల్లారెడ్డి, సెక్రటరీలు స్వప్న, శ్రీకాంత్ రెడ్డి, సంతోష్, సుభాష్ రెడ్డి, నరేష్, ఉగ్రసేన రెడ్డి, మచ్చేందర్, బీజేవైఎం నాయకులు సాయి మరియు స్థానికులు పాల్గొన్నారు.

## మహిళా పారిశుధ్య కార్మికులకు మహిళా దినోత్సవ కానుక చీరలు పంపిణీ చేసిన మద్దూరి చిత్తరంజన్ రెడ్డి



**మేడిపల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 09):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పీర్జాదిగూడ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఉపాధ్యక్షుడు మద్దూరి చిత్తరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిత్తరంజన్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారతే దేశాభివృద్ధికి పునాది అని చెప్పిన భారత ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం నుంచే వీధులను శుభ్రపరుస్తూ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తున్న మహిళా పారిశుధ్య కార్మికుల సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. మన ఆరోగ్యాన్ని కాపాడేందుకు కష్టపడుతున్న మహిళా పారిశుధ్య కార్మికులకు కృతజ్ఞతగా ఒక చిన్న కానుకగా చీరలను అందజేశామని ఆయన పేర్కొన్నారు. అనంతరం మహిళా పారిశుధ్య కార్మికులు చిత్తరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

- మూడు చింతలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జాం రవి
- మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడం ఆనందదాయకం



మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానిస్తున్న చైర్మన్ రవి

**శామీర్‌పేట్, మేజర్ న్యూస్ (మార్చి 09):** సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని మూడు చింతలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జాం రవి, కమిషనర్ పవన్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం చైర్మన్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో మహిళా కౌన్సిలర్లు, మహిళా అధికారులు, సిబ్బందిని శాలువాలు కప్పి మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ జాం రవి మాట్లాడుతూ,.. సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. విద్య, ఉద్యోగాలు, రాజకీయాలు, వ్యాపారం వంటి అన్ని రంగాల్లో మహిళలు ముందుకు రావడం ఆనందదాయకమని పేర్కొన్నారు. మహిళలు సాధికారతతో ముందడుగు వేస్తే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దోసకాయల లత వెంకటేష్, పెద్ది రెడ్డి శ్రీలత వెంకట్ రెడ్డి, రాజీగాళ్ల లత భూపాల్, చిన్నలచ్చ సరిత శ్రీనివాస్ గౌడ్, జంగారెడ్డి, విషువర్ధన్ రెడ్డి, మేనేజర్ ఉష, ఆర్ఐ హర్షద్, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంబాపూర్‌లో డివైండర్ పనులను పరిశీలించిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి





**పెద్దేముల్,మేజర్‌న్యూస్(మార్చి -09):** పెద్దేముల్ మండల మంబాపూర్ తాండూరు-హైద్రాబాద్ ప్రధాన రహదారిపై జరుగుతున్న డివైండర్ పనులను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. వికారాబాద్ నుండి తాండూరు వరకు సుమారు రూ.100 కోట్లతో ప్రధాన రోడ్డు వేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలియచేశారు. మంబాపూర్‌తో పాటు ధారూర్ మండలంలో ప్రధాన రహదారిపై సుమారు రెండు కిలో మీటర్ల వరకు డివైండర్ వేయడం జరుగుతుందని ఆర్అండ్‌బీ డీఈ శివకుమార్ తెలియచేశారు. గత పదేళ్ల పాలనలో తాండూరు ప్రాంతంలో ఏలాంటి అభివృద్ధి నోచుకోలేదని, రెండేళ్ల కాంగ్రెస్ పాలనల్లో రోడ్లు బాగుపడుతున్నాయన్నారు. ప్రతి పల్లెకు రోడ్డు వేయడం జరుగుతుందన్నారు. రాబోవు రెండేళ్లల్లో అన్ని గ్రామాల రోడ్లు బాగుచేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యేతో పాటు కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, మంబాపూర్‌మాజీ సర్పంచ్ శ్రావన్‌కుమార్, గ్రామ కమిటి అధ్యక్షుడు మైపూస్, యువ నాయకుడు హర్షవర్ధన్‌రెడ్డి, చంద్రప్ప, అనంతయ్యతో పాటు పలు గ్రామాల నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## ప్రజా వాణీ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీడీఓ రతన్‌సింగ్



**పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి -09) :** ప్రతి సోమవారం పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయంలో జరుగు ప్రజా వాణీ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పెద్దేముల్ ఎంపీడీఓ రతన్‌సింగ్ అన్నారు. సోమవారం జరిగిన ప్రజా వాణీ కార్యక్రమంలో అంగన్‌వాడీ సుప్రవైజర్ సునిత, ఉపాధి హమి ఈసీ కృష్ణతో పాటు తదితరులు పాల్గోన్నారు. ప్రజా వాణీ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు హజరుకవాలని ఎంపీడీఓ తెలియచేశారు. గతంలో ప్రజా వాణి కార్యక్రమంలో ఇచ్చిన పిర్యాదులను పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు.

## మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

- రాకొండ సర్పంచ్ మచ్చేందర్ రెడ్డి



**దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 09):** మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థికంగా బలోపేతం కావాలని రాకొండ సర్పంచ్ మచ్చేందర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామంలోనీ వివిధరంగాల్లో స్థిరపడిన మహిళలను, మహిళా సంఘాల సభ్యులను, పంచాయతీ సిబ్బందినీ ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని,ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొత్త జయమ్మ, సిసిలు ఈ. నారాయణ, వార్డు సభ్యులు పిల్లి బాల్ రాజు, నర్సింలు, మంగ్య నాయక్, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు చాపల మానస, మహిళా సంఘాల సభ్యురాలు ,పంచాయతీ కార్యదర్శి రవికుమార్,పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వభూమిని పరిరక్షించాలని రంగాపూర్ గ్రామస్థుల డిమాండ్

▶▶ సర్వే నెంబర్ 131లోని 15గుంటల ప్రభుత్వభూమిలో ఓ ప్రైవేటు వెంచర్ నిర్వాహకులు మంచినీటి ట్యాంకు నిర్మించినా పట్టించుకునేవారు కరువైనట్లు సర్పంచ్, గ్రామస్థుల మండిపాటు ▶▶ వెంటనే ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని సర్పంచ్, పాలకవర్గసభ్యులు, గ్రామస్థుల డిమాండ్



నందిగామ, మేజర్‌న్యూస్ (మార్చి 09):నందిగామ మండలం రంగాపూర్ గ్రామపంచాయతీ శివారు సర్వే నెంబర్ 131లో 15 గుంటల పైచిలుకు ప్రభుత్వ భూమిని ఓ ప్రైవేట్ వెంచర్ యజమానులు ఆక్రమించి అందులో మంచినీటి సంపు ట్యాంక్ నిర్మించినప్పటికి పట్టించుకునే నాధుడు కరువైనట్లు రంగాపూర్ నూతన సర్పంచ్ గోవు అంజమ్మ, ఉపసర్పంచ్ బసవరాజ్, పాలకవర్గసభ్యులు, గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కోటి రూపాయల విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురికాకుండ చర్యలుచేపట్టాలని మండల రెవెన్యూ అధికారులకు విన్నపించి నెలలు గడుస్తున్నా వారు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ భూమికి సర్వే నిర్వహించి ప్రైవేటు వ్యక్తుల చెర నుండి విడిపించాలని సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యులతో పాటు గ్రామస్తులు కోరుతున్నారు.

## మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 09): కడ్తాల్ మండలం గాన్గుమర్లతాండ గ్రామపంచాయతికి చెందిన ఇస్లావత్ ఘన్య నెల 8న పోచమ్మగడ్డ తండా చౌరస్తా దగ్గర రోడ్డుప్రమాదానికి గురై చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్ సోమవారం స్థానిక సర్పంచ్, నాయకులతో కలిసి మన్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను ఓదార్చి తన జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా కడ్తాల్ గ్రామానికి చెందిన సభావట్ హనుమనాయక్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల 8న రాత్రి హైదరాబాద్‌లోని ఓ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్ నాయక్ హనుమానాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను ఓదార్చి5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మన్యనాయక్ కుటుంబానికి స్థానిక సర్పంచ్ సేవ్యనాయక్ 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు..ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీను నాయక్,మాజీ ఉపసర్పంచ్ గోప్యనాయక్, ఉప సర్పంచ్ రమేష్ నాయక్,బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రామకృష్ణ. పాండు నాయక్, వార్డు సభ్యులు శీను నాయక్, దేవా నాయక్, నాయకులు భిక్య నాయక్, హరిచంద్ నాయక్, రమేష్, శ్రీను, మహేష్ , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై దశలవారిగా పోరాడాలి

**జిల్లా టిఎస్‌యుటీఎఫ్ జిల్లా కోశాధికారి డాక్టర్ జగన్నాథ్**



మంచాల, మేజర్‌న్యూస్( మార్చి 09): కేజీబీవీ, సమశిక్షణ,యుఆర్ఎస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై మూడు దశలుగా పోరాటానికి సిద్ధం కావాలని జిల్లా టిఎస్‌యుటీఎఫ్ జిల్లా కోశాధికారి డాక్టర్ జగన్నాథ్ పిలుపునిచ్చారు. మంచాల మండలం కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఆయన పాల్గొని ఉపాధ్యాయులు, మండల విద్యావనరుల కేంద్రం సీఆర్‌పీలు,గిరీష్,జగదీష్‌లతో కలిసి నల్లబాడ్జీలతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేజీబీవీ విద్యాలయాలకు స్పెషల్ ఆఫీసర్లను ప్రిన్సిపాల్లుగా నియ మించాలని, సీటీఆర్,సీఆర్‌పీ,పీఈటిలను ఎస్,ఏలు గా పరిగణించి కనీస మూల వేతనం చెల్లించడంతో పాటు, వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో మండల అధ్యక్షులు డాక్టర్ అజ్మత్ ఖాన్, ప్రదానకార్యదర్శి తుల్జారామ్, ఉపాధ్యక్షులు యాదయ్య,స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, ఉపాధ్యాయురాలు విశారద,పద్మ ,ఉపాధ్యాయులు, పాఠశాల సహాయక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో సంపూర్ణ పారిశుధ్యంతోనే ప్రజారోగ్యం

★కడ్తాల్ జి.పిలో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జడ్‌పి సిఈఓ క్రిష్ణారెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 09): సంపూర్ణ పారిశుధ్యంతోనే గ్రామాలలో ప్రజారోగ్యం సాధ్యపడుతుందని, ప్రతి ఒక్కరు తమ ఇండ్ల పరిసరాలతో పాటు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేలా కృషిచేయాలని రంగారెడ్డి జిల్లాపరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ క్రిష్ణారెడ్డి కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం కడ్తాల్ గ్రామపంచాయతిలో జడ్‌పి సిఈఓ క్రిష్ణారెడ్డి ముఖ్య అతిధిగా హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సుజాతనాయక్, ఎంపిఓ లాలయ్య, గ్రామ సర్పంచ్ రాయికంటి బిక్షపతి, ఉపసర్పంచ్, వార్డుసభ్యులతో పాటు వివిధ శాఖల అధికారులు, స్థానికులతో కలిసి పల్లె ప్రకృతి వనంలో పేరుకుపోయిన వ్యర్థాల తొలగింపు, చెత్త సేకరణకుప్రత్యేక కార్యక్రమం , పార్కు నిర్వహణ కార్యక్రమం పారిశుధ్య సిబ్బందితో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాయికంటి బిక్షపతి, ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, ఉప సర్పంచ్ ఈరెడ్డి యాదగిరిరెడ్డి, వార్డు సభ్యులు పెరుమాళ్ళ లక్ష్మమ్మ , నూర్జహాన్ భేగం, కర్రోళ్ళ కృష్ణవేణి, ఎర్రోళ్ళ రాఘవేందర్, చేగూరు మమత, కళ్యాణ్‌కార్ భాను కిరణ్, కొప్పు వసంత, దుడ్డు పూలమ్మ ,మాధారం గణేష్ గౌడ్, మంకి మహేష్ ,ముత్తి కృష్ణ , విజయ్ కుమార్, వాంకుడావత్ రవితో పాటు గ్రామస్థులు చందోజి ,పెరుమళ్ళ మల్లయ్య పంచాయతీ కార్యదర్శి అల్లాజీ, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతి వాటర్‌మెన్ కుటుంబానికి రూ. 30వేల ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 09): కడ్తాల్ గ్రామపంచాయతిలో మల్టీపర్పస్ వర్కర్ (వాటర్‌మెన్)గా పనిచేస్తున్న హనుమాన్‌నాయక్ ఈనెల 8న మృతిచెందాడు. ఈమేరకు హనుమాన్ నాయక్ పంచాయతి పాలకవర్గం సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన అంత్యక్రియలకు గాను గ్రామపంచాయతి కార్యాలయం నుండి 10వేల రూపాయలు, గ్రామపంచాయతీ పాలకవర్గం తరఫున 20వేల రూపాయలు మొత్తంగా 30వేల రూపాయలను గ్రామసర్పంచ్ రాయికంటి బిక్షపతి, పంచాయతి పాలకవర్గసభ్యులు, గ్రామ కార్యదర్శితో కలిసి హనుమాన్‌నాయక్ కుటుంబసభ్యులకు అందజేశారు.అంతకుముందు హనుమాన్ నాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈరెడ్డి యాదగిరిరెడ్డి, వార్డు సభ్యులు పెరుమాళ్ళ లక్ష్మమ్మ, నూర్జహాన్ భేగం, కర్రోళ్ళ కృష్ణవేణి, ఎర్రోళ్ళ రాఘవేందర్,చేగూరు మమత, కళ్యాణ్‌కార్ భానుకిర ణ్, కొప్పు వసంత, దుడ్డు పూలమ్మ, మాధారం గణేష్ గౌడ్, మంకి మహేష్ , ముత్తి కృష్ణ , విజయ్ కుమార్, వాంఖడావత్ రవి, పంచాయతీ కార్యదర్శి అల్లాజీ, స్థానిక నాయకులు, పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగస్వాములు కావాలి : చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి09): ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు పల్గుట్టలో సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం చేపట్టిన 99రోజుల ప్రణాళికలో ప్రతి ఒక్కరు భాగస్వాములై గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, కౌన్సిలర్లు బండారి శైలజాఆగిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఛలో గన్‌పార్కు మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలి :యాలాల మహేశ్వర్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి09): ఛలో గన్‌పార్కు మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మెన్ యాలాల మహేశ్వర్‌రెడ్డి అన్నారు. టీయూఎఫ్ రాష్ట్ర చైర్మెన్ చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు నేడు ఉదయం 10గంటలకు తెలంగాణ అమరవీరుల బలిదానాలను, ఉద్యమకారుల ఉద్యమాలను వృథా కానీవ్వమనే ఛలో గన్‌పార్కు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నేటి నుంచి గాలికుంటు నివారణ టీకాలు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి09): పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని పశుసంవర్థకశాఖ అధికారి శిరీష సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. నేటి నుంచి వచ్చే నెల 9వ తేది వరకు పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## అజ్మీర్ దర్గాకు వెళ్లిన మహిళ అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్09): అజ్మీర్ దర్గాకు వెళ్లిన మహిళ అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, పహాడీ షరీఫ్ ఓమర్ కాలనీలో నివాసముంటున్న సోఫియాన్ ఖాన్ తల్లి షహనా బేగం(48) 15 సంవత్సరాలుగా ఓమర్ కాలనీలోని తమ అమ్మమ్మ జరీనా ఇంట్లో నివసిస్తున్నారు. ఒక నెల క్రితం షహనా బేగం అజ్మీర్ దర్గాకు వెళ్తున్నానని ఇంటి నుంచి వెళ్లి, ఇప్పటివరకు తిరిగి రాలేదు. సోఫియాన్ ఖాన్ తన తల్లి గురించి చుట్టూ ఉన్న ప్రాంతాలలో వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో సోఫియాన్ ఖాన్ తన తల్లి అదృశ్యంపై సోమవారం పహాడీ షరీఫ్ పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని వినతి



కందుకూరు, మేజర్ న్యూస్( మార్చి 09): గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని మహేశ్వరం డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. కందుకూరు మండలం తిమ్మాపూర్ గ్రామ నాయకులు సోమవారం డిఫో మేనేజర్‌కు వినతిపత్రం అందిస్తూ మా గ్రామానికి సమయానికి బస్సు సౌకర్యం లేక రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు ప్రత్యామ్నాయంగా ఆటోలలో బయలు దేరుతున్నారని తెలిపారు. గత 20 సంవత్సరాలుగా చార్మినార్ నుండి తిమ్మాపూర్ గ్రామానికి ఉదయం సాయంత్రం వేళలో బస్సు సౌకర్యం ఉండేదన్నారు. గతంలో ఉన్న విధంగా ఉదయం 5,8 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు, సాయంత్రం 5 గంటలకు, రాత్రి 9 గంటలకు పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గంగాపురం అమరేందర్‌రెడ్డి, అచ్చయ్య,నరేందర్,కృష్ణ,గానుగుపేట అశోక్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్‌టైమ్ టెక్నికల్ కోర్సులకు ధరఖాస్తులు ఆహ్వానం

▸▸ ప్రిన్సిపల్ ఆర్. నరేంద్రబాబు



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 09):** వికారాబాద్‌లోని ప్రభుత్వ ఐ.టి.ఐ/ ఏ.టి.సిలో 99 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా పలు షార్ట్ టర్మ్ టెక్నికల్ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఆర్ నరేంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సి.ఎన్.సి లేత్ మిషన్ ఆపరేషన్ అండ్ ప్రోగ్రామింగ్, సి.ఎన్.సి మిల్లింగ్ మిషన్ ఆపరేషన్ అండ్ ప్రోగ్రామింగ్, ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ పై అవగాహన కోర్సు, జూనియర్ రోబోట్ ఆపరేటర్- ప్రోగ్రామర్ (ఆర్క్ వెల్డింగ్), ఎలక్ట్రికల్ వెహికల్ పై బేసిక్ కోర్స్ , క్యాడ్ 2డి మరియు 3డి ఫీచర్స్ ఉపయోగించి జూనియర్ ప్రోడక్ట్ డిజైనర్ వంటి కోర్సులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు స్వల్పకాలిక శిక్షణ ద్వారా అభ్యర్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యాన్ని సంపాదించి ఉపాధి అవకాశాలను మెరుగుపరుచు కోవచ్చని తెలిపారు, ఈ కోర్సులకు 10వ తరగతి ,ఐటిఐ , డిప్లొమా, ఇంటర్మీడియట్ లేదా డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు పూర్తి వివరాల కోసం ప్రభుత్వ ఎ.టి.సి/ ఐటిఐ వికారాబాద్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని అలాగే ఈ 9177472488, 9550112364 ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ ఆర్ నరేంద్రబాబు గారు తెలియజేయడం జరిగింది ఈ కోర్సులకు 7 బ్యాచ్ లలో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు అన్ని విధాల న్యాయం

▸▸ సర్పంచ్ సురేష్ నాయక్



**పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి -09) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతురెడ్డి హయంలోనే పేదలకు అన్ని విధాల న్యాయం జరుగుతుందని పెద్దేముల్ మండల జైరాంతండా (ఇందూరు) సర్పంచ్ సురేష్ నాయక్ అన్నారు. సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో పేదలకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందచేశారు. గత ప్రభుత్వంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు నెలల తరబడి వచ్చేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో సకాలంలో చెక్కులు అందచేయడం జరుగుతుందన్నారు. పేదలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు ఎంతో వరం లాంటిదన్నారు. అంతేగాకుండా మనోహర్‌రెడ్డి నాయకత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కూడ అందచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇందూరు సర్పంచ్ వెంకట్, గిర్మాపూర్ సర్పంచ్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో విద్యుత్ షాక్‌తో మహిళ మృతి


శశికళ (ఫైల్ ఫోటో)

▸▸ రాస్నం గ్రామంలో విషాద ఘటన

**యాలాల మేజర్ న్యూస్ (మార్చి 09):** యాలాల మండలంలోని రాస్నం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది.ఇంటి నిర్మాణ పనుల్లో భాగంగా నీళ్లు పడుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఓ మహిళ మృతి చెందింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాస్నం గ్రామానికి చెందిన మక్తా శశికళ (34) ఆదివారం నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటి గోడలకు నీళ్లు పడుతున్న సమయంలో అనుకోకుండా విద్యుత్ షాక్ తగిలి కిందపడిపోయింది. వెంటనే స్థానికులు ఆమెను చికిత్స నిమిత్తం తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.మృతదేహానికి పోస్టుమార్టం నిమితం మృతురాలి భర్త మంజునాథ్ ఫిర్యాదు మేరకు యాలాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ విట్టల్ తెలిపారు. విద్యుత్ సంబంధిత పనులు చేసేటప్పుడు ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ విట్టల్ సూచించారు. ఈ ఘటనతో రాస్నం గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

## సమస్యలు పరిష్కరించకుంటే పన్నులు కట్టమని మణికంఠ గౌడ్ హెచ్చరిక

▸▸ మంచినీటి, డ్రైనేజ్ సమస్యలపై డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం

▸▸ 15 రోజుల్లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



**మేడ్చల్ , మేజర్ న్యూస్ (మార్చి 09):** మేడ్చల్ పట్టణంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకుడు రామన్న గారి మణికంఠ గౌడ్ మేడ్చల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా మంచినీటి, డ్రైనేజ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మణికంఠ గౌడ్ మాట్లాడుతూ,.. మేడ్చల్ పట్టణంలోని కింది బస్తీలో ఓపెన్ డ్రైనేజ్ పేరుతో రెండు నెలల క్రితం పనులు ప్రారంభించి రోడ్లను తవ్వడం వల్ల అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సుమారు 2 వేల కుటుంబాలు రాకపోకలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. డ్రైనేజ్ పనుల కోసం తవ్విన రోడ్ల కారణంగా విద్యుత్, నీటి లైన్లు కూడా దెబ్బతిన్నాయని ఆరోపించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. అదేవిధంగా గత సంవత్సరం నుంచి మేడ్చల్ పట్టణంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. పట్టణానికి రోజుకు సుమారు 5 మిలియన్ మీటర్ల నీరు అవసరం కాగా ప్రస్తుతం కేవలం ఒక మిలియన్ మీటర్ల నీరు మాత్రమే సరఫరా అవుతోందని చెప్పారు. దీంతో పట్టణ ప్రజలు తీవ్ర తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యలపై జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ లెటర్‌ప్యాడ్ ద్వారా కూడా మేడ్చల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారుల్లో ఎలాంటి చలనం కనిపించడం లేదని ఆరోపించారు. మేడ్చల్ పట్టణంలో నెలకొన్న ఈ సమస్యలను 15 రోజుల్లో పరిష్కరించని పక్షంలో పన్నులు చెల్లించబోమని, అలాగే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మణికంఠ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కింది బస్తీ వాసులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి యువకుడి చేయూత

▸▸ బీరప్ప స్వామి ఆలయానికి సొంత నిధులతో నిర్మాణం



**మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 09):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ గ్రామంలో కురుమల ఆరాధ్య దైవం బీరప్ప స్వామి ఆలయ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. పురాతనంగా ఉన్న బీరప్ప స్వామి ఆలయాన్ని పునర్నిర్మించేందుకు గ్రామానికి చెందిన దొంగల జగదీశ్వర్ రెడ్డి తన సొంత నిధులతో ముందుకు వచ్చి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఆలయ నిర్మాణాన్ని స్లాబ్ దశ వరకు తన ఖర్చులతో పూర్తి చేయించడం గ్రామస్థుల ప్రశంసలు పొందుతోంది. ఈ సందర్భంగా జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి సేవ చేయడం తనకు ఎంతో గర్వకారణమని అన్నారు. చిన్నప్పటి నుంచి ఆలయ వైభవాన్ని చూస్తూ పెరిగానని, అందుకే గుడి నిర్మాణానికి తన వంతు సహాయం చేశానని తెలిపారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దొంగల జగదీశ్వర్ రెడ్డి, కురుమ ఆంజనేయులు, కురుమ మహేష్, కురుమ రాజు, ప్రవీణ్, కురుమ యాదగిరి, దొంగల మహేందర్ రెడ్డి, కురుమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతి కార్యదర్శి మాకు వద్దు ...

▸▸ ఎంపీడీఓకు పిర్యాదు చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్



**పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి -09):** పెద్దేముల్ మండల బండమీదిపల్లి గ్రామ పంచాయతి కార్యదర్శి మొగులయ్య మాకు వద్దు అంటు సోమవారం పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రతన్‌సింగ్‌కు గ్రామ సర్పంచ్ మాణేప్ప, ఉప సర్పంచ్ సుజాతతో పాటు వార్డు సభ్యులు నరేష్, రాము, నారాయణ, రవిలు ఓ ప్రకటనలో పిర్యాదు చేశారు. మా గ్రామ పంచాయతి కార్యదర్శి మొగులప్ప విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం , సమయ పాలన పాటించక పోవడంతో పాటు గ్రామ పంచాయతి నిధులు పక్కదారి పట్టించేందుకు ప్రయత్నం చేస్తున్నందున వెంటనే మా గ్రామ పంచాయతి నుండి తోలగించి ,మరో పంచాయతిని ఏర్పాటు చేయాలంటు ఎంపిడీఓను కోరారు. వెంటనే స్పందించిన ఎంపిడీఓ రతన్‌సింగ్ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.

## చెంచులకు మాడల్ కాలని ఏర్పాటు చేయిస్తాం

▸▸ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



**పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి -09) :** పెద్దేముల్ మండల చైతన్యనగర్ గ్రామ చెంచులకు ఇందిరమ్మ పథకం ద్వార మాడల్ కాలని ఏర్పాటు అన్ని విధాల వసతులు కల్పించడం జరుగుతుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం చైతన్యగన్ గ్రామానికి వెళ్లి చెంచులతో మాట్లాడారు చైతన్యగనర్ గ్రామానికి 163 ఇందిరమ్మ ఇండ్లు మంజురయ్యాయని వాటిని ఒకే ప్రాతంలో నిర్మించి, మాడల్ కాలని ఏర్పాటు చేసి తాగునీరు, విద్యుత్‌తో పాటు అన్ని విధాల వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఒప్పుకుంటేనే మాడల్ కాలని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.గ్రామ ప్రజల సమిష్టి అభిప్రాయం మేరకు అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## టీ. ఎస్. యు.టీ.ఎఫ్. ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలోనల్ల బ్యాడ్జీలతో నిరసన



**దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 09):** మండల విద్యా వనరుల కేంద్రం దోమ – టీ ఎస్ యు టీ ఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో 3-దశలో పోరాటం లో భాగంగా సమగ్ర శిక్ష సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో సోమవారం నాడు నిరసన సమగ్ర శిక్ష ఉద్యోగులకు పే స్కేల్ వేతనాలు చెల్లించడంతో పాటు గత సంవత్సరం 29 రోజుల సమ్మె కాలపు వేతనాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ యం ఆర్ సి దోమ కేజీబీవీ సిబ్బంది మరియుపి టీ ఐ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గతంలో పీసీసీ అధ్యక్షుడు గా ఉన్నప్పుడు ఇప్పటి ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మీ సమస్యలను చాయ్ తాగేలోపల పరిష్కరిస్తారని హామీ ఇవ్వడం జరిగింది. ఈ హామీలను నెరవేర్చాలని సమ్మె సమయంలో చేసిన డిమాండ్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పరిష్కరిస్తారని హామీ ఇచ్చి ఇంత వరకు నేర వేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గతంలో నిర్వహించిన 29 రోజుల సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలు కూడా ఇప్పటివరకు చెల్లించకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.దోమ కేజీబీవీ సిబ్బంది మరియు సమగ్ర శిక్ష సిబ్బంది, కేజీబీవీ ,సీఆర్ పీ ,యం ఐ ఎస్ ,సి ఓ ,పి టీ ఐ ,మెస్సెంజర్, ఉద్యోగులు లు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజల మార్పు కొరకే బీజేపీ వైపు అడుగు

**- "హౌస్ ట్యాక్స్ భారమే పార్టీ మార్పుకు కారణం" - బీజేపీలోకి మాజీ కార్పొరేటర్ మేకల విజయలక్ష్మి రవీందర్ రెడ్డి దంపతులు - బిజెపి కుటుంబంలోకి స్వాగతించిన... ముఖేష్ ముదిరాజ్**



బాలాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 09): జిహెచ్ఎంసి బడంగ్ పేట్ సర్కిల్ 16 లో మీర్ పేట్ డివిజన్ మున్సిపల్ రాజకీయాల్లో ఆదివారం కీలక పరిణామం చోటుచేసుకుంది. మీర్‌పేట్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ మేకల విజయలక్ష్మి రవీందర్ రెడ్డి దంపతులు భారతీయ జనతా పార్టీలో చేరారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామ్‌చందర్‌రావు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి అందెలతో తదితర బీజేపీ ప్రముఖుల సమక్షంలో కారు పార్టీకి గుడ్‌బై చెప్పి కమలం పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మీర్‌పేట్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవీందర్ రెడ్డి మాట్లాడారు... మూడు దశాబ్దాల రాజకీయ అనుభవం తనకు ఉందని, ప్రజల సమస్యలపై ఎప్పుడూ ముందుండి పోరాడానని తెలిపారు. హౌస్ ట్యాక్స్ భారమే పార్టీ మార్పుకు కారణం మని అన్నారు. మీర్‌పేట్‌లో ఆస్తి పన్నుల భారం రోజురోజుకూ పెరుగుతుండటం ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు, తర్వాత కార్పొరేషన్‌గా మారినప్పటి నుంచి, ఇప్పుడు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోకి వచ్చినప్పటికీ మీర్‌పేట్‌లో హౌస్ ట్యాక్స్ మాత్రం భారీగా వసూలు చేస్తున్నారని విమర్శించారు. ఇతర ప్రాంతాలతో పోలిస్తే దాదాపు ఐదు రెట్లు అధికంగా పన్నులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మాటలు, బి ఆర్ ఎస్ మాటలు మైకుల ముందు ఒకరిపై ఒకరు తిట్టుకోవడం తప్ప ప్రజలకు ఇలాంటి మేలు జరగలేదునీ అన్నారు. తాను గతంలో వార్డు సభ్యుడిగా, ఉపసర్పంచ్‌గా, తర్వాత కార్పొరేటర్‌గా పనిచేసిన అనుభవం ఉందని తెలిపారు. గత 12 సంవత్సరాలు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో కొనసాగానని, ఆ సమయంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మంత్రిగా, ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేసే విధంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తు చేశారు.

అయితే మీర్‌పేట్ ప్రజలకు అత్యంత భారంగా మారిన హౌస్ ట్యాక్స్ తగ్గింపులో మాత్రం ఎలాంటి మార్పు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయినా ఆస్తి పన్ను విషయంలో ప్రజలకు ఉపశమనం కలగలేదని విమర్శించారు. ఇద్దరు ఒకరిని ఒకరు తిట్టుకోవడం తప్ప ప్రజలకు ఉపయోగం కనిపించడం లేదు అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రజల మార్పు కోరికే బీజేపీ వైపు అడుగుల్లో దేశవ్యాప్తంగా అభివృద్ధి దిశగా సాగుతున్న భారతీయ జనతా పార్టీ విధానాలు తనను ఆకర్షించాయని చెప్పారు. ప్రజల సమస్యలపై స్పష్టమైన దృష్టితో పని చేసే పార్టీగా బీజేపీ కనిపించిందని, అందుకే ఆ పార్టీకి చేరినట్లు వివరించారు. మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలో ఆస్తి పన్నుల సమస్యలతో పాటు ఇతర అభివృద్ధి అంశాలపై బీజేపీతో కలిసి పోరాటం కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మీర్‌పేట్ బీజేపీ అధ్యక్షుడు తులసి ముఖేష్ ముదిరాజ్ మాట్లాడుతూ... పార్టీలోకి చేరిన విజయలక్ష్మి రవీందర్ రెడ్డి దంపతులకు హృదయపూర్వక స్వాగతం పలికారు. పార్టీలో ఇప్పటికే అనేక మంది సీనియర్ నాయకులు ఉన్నప్పటికీ కొత్తగా చేరే ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం, సహకారం ఉంటుందని చెప్పారు. బీజేపీ సిద్ధాంతాలు నమ్మి వచ్చే నాయకులతో కలిసి మీర్‌పేట్ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు శ్రీనివాస్ యాదవ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్న స్నేహితురాలికి తోడుగా నిలిచిన పాత స్నేహితులు


**స్నేహితురాలికి 70 వేల ఆర్థిక సహాయం**




షాబాద్, మేజర్ న్యూస్ ( మార్చి 09)పాత స్నేహం కష్టకాలంలో ఎంత విలువైనదో మరోసారి రుజువైంది. 19992000 సంవత్సరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన స్నేహితులు తమతో కలిసి చదువుకున్న స్నేహితురాలికి ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. కుమ్మరిగూడ గ్రామానికి చెందిన అమృత భర్త శీలం కృష్ణ ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న ఆమె సహాధ్యాయులు వెంటనే స్పందించారు. స్నేహితులు అందరూ కలిసి అమృతకు స్వగ్రామమైన కుమ్మరిగూడకు వెళ్లి రూ. 70,000 ఆర్థిక సహాయం అందజేశారు. కష్టకాలంలో తమ స్నేహితురాలికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్నేహితులు పాల్గొని అమృతకు ధైర్యం చెప్పారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి




షాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 09) వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ గేటు వద్ద చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే సీతారాంపూర్ గ్రామానికి చెందిన చించేటి యాదయ్య (47సం) తండ్రి చంద్రయ్య సమయం అందాజా రాత్రి 7: 10గంటలకు రోడ్డు దాటుతుండగా వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతి దేహాన్ని చేవెళ్ల మార్చురీకి తరలించారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అంగరంగ వైభవంగా బీరప్ప పండుగ కళ్యాణ మహోత్సవ వేడుకలు





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( మార్చి 09 ) :ఆదిభట్ల సర్కిల్ తుర్కయంజాల్ డివిజన్ పరిధిలోని యం యం కుంటలో నూతనంగా నిర్మించిన శ్రీ బీరప్ప స్వామి కామరతి కళ్యాణ మహోత్సవం వేడుకలను అంగరంగవైభవంగా నిర్వహించారు. శనివారం నీలం సంజీవ రెడ్డి నగర్సో కాలనీ, యం యం కుంట కురుమ సంఘం సభ్యులు పెద్ద ఎత్తునా బోనాలను ఘనంగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. సోమవారం నిర్వహించిన కళ్యాణ మహోత్సవానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, సామ భీం రెడ్డి , కోశికె ఐలయ్య ,మర్రి మహేందర్ రెడ్డి, కాకుమాను సునీల్, పూజారి శంకరయ్య గౌడ్, కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, కొంతం వెంకట్ రెడ్డి, ఓర్స్ శ్రీనివాస్, సామల రవీందర్ రెడ్డి,సామ అనీష్ రెడ్డి, పెద్ద కురుమ వస్పరి మల్లేష్ కురుమ, సెల్వోజీ గుండ యాదగిరి ,కురుమ సంఘం అధ్యక్షుడు గొరిగె నర్సింహ్మా, కెంచ శ్రీకాంత్ ,కడారీ వెంకటేష్ , కొంగళ్ల శివయ్య ,గొరిగే బాబు , పట్నం సాయిలు ,కోశిక నరసింహ, బండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శిపై డిపిఓ ఆగ్రహం



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 09): విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన పంచాయితీ కార్యదర్శిపై జిల్లా పంచాయితీ అధికారి సురేష్ మోహన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిధిలోని కాశిరెడ్డిగూడ, బూర్గుల గ్రామ పంచాయితీలను డిపిఓ సురేష్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పనులను ఆయన పరిశీలించారు. కాశిరె డ్డిగూడ గ్రామంలోని పల్లె ప్రకృతివనం నిర్వహణ సక్రమంగా లేకపోవడం, బూర్గుల గ్రామంలోని డంపింగ్ యార్డులో పశువులను కట్టివేయడంతో పంచాయితీ వాసవాచారిపై డిపిఓ మండి పడ్డారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి నివేదికను అందించనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాలను సందర్శించిన వారిలో ఎంపిడివో బన్సిలాల్, ఎంపివో జయంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చౌదరి గూడెం లో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ

**- సర్పంచ్ బోడం పాటి శ్వేత చంద్రబాబు గౌడ్**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:9): మండల కేంద్రం లో సోమవారం నాడు ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో బాగంగా సర్పంచ్ శ్వేత చంద్రబాబు గౌడ్ ఆధ్వర్యంలో ఈ రోజు ఆయా రోడ్లపై పేరుకుపోయిన వ్యర్థాల తొలగింపు, ఎలక్ట్రానిక్ చెత్త సేకరణకు ప్రత్యేక కార్యక్రమం, అలాగే పల్లె ప్రకృతి పార్కుల నిర్వహణ ( దోజర్ సహాయంతో గడ్డి తొలగింపు చెట్లకు గుంతలు ( పాదులు) చేయటం వంటి కార్యక్రమాలు చేయటం జరిగిందని సర్పంచ్ శ్వేత చంద్రబాబు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, పాలక వర్గం గ్రామస్థులు, మహిళలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇంద్రా నగర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం




జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:9): ఇంద్రా నగర్ లో సోమవారం నాడు ఉదయం గ్రామ సర్పంచ్ మహబూబ్ బీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నీ మహిళా ఉపాధ్యాయు నిలకు ఘనంగా సన్మానించారు. అలాగే గ్రామ పాలకవర్గ మహిళా సభ్యులకు, ప్రైమరీ స్కూల్ లో పనిచేస్తున్న మహిళా టీచర్లకు, అంగన్వాడీ టీచర్ కు, ఆయా కు, గ్రామపంచాయతీ వర్కర్లకు హైస్కూల్ లో ప్రైమరీ స్కూల్ లోవంటకాలు చేసే మహిళలకు సర్పంచ్ మహబూబ్ బీ పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రకాశ్, ఉప సర్పంచ్ శేకర్, సర్పంచ్ తనయుడు అక్రమ్, వార్డు సభ్యులు చెన్నయ్య, ప్రవీణ్, రజియబి, గౌసియ బీ, తేజస్వి, రాములు, ఇంద్రా నగర్ జబ్బార్, యాదయ్య గౌడ్, మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానించడం జరిగింది అని సర్పంచ్ మహబూబ్ బీ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో బాగంగా ఈ రోజు గ్రామంలో వివిధ పరిశు భ్రత కార్యక్రమాలు జరుగుతున్నాయి అని ఆమె తెలిపారు. ఈ కార్యక్ర మాలకు అన్ని వర్గాల ప్రజలు పరిశుభ్రత కార్యక్రమాలు పాల్గొన్నారని సర్పంచ్ మహబూబ్ బీ తెలిపారు.

# మహిళల సాధికారతతోనే దేశ ఆర్థిక అభివృద్ధి సాధ్యం : అబ్దుల్లాపూర్‌మెట్ ఎంపీడీఓ శ్రీవాణి

### బండరావిరాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం







అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (మార్చి 09) : మహిళల సాధికారతతోనే దేశ ఆర్థిక అభివృద్ధి సాధ్యం అవుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీవాణి అన్నారు. మండలంలోని బండరావిరాల గ్రామ సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్, పాలకవర్గం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ఎస్ ఐ ప్రియాంకరెడ్డి, మండల వైద్యాధికారి ప్రియాంక, ఐసీడీఎస్ సూపర్ వైజర్ వనజతో కలిసి సావిత్రిబాయి పూలె, చాకలి ఐలమ్మ చిత్రపటాలకు పూలమాలవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకమన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే దేశ ప్రగతి సాధ్యం అవుతుందన్నారు. మహిళా సాధికారత ఉన్న చోట సమాజం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఒక పురుషుడు చదువుకుంటే ఆ వ్యక్తికి మాత్రమే పరిమితం కావచ్చు కాని ఒక మహిళా చదువుకుంటే ఒక కుటుంబమే విద్యావంతులవుతుందాన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మహిళలను గౌరవించడం సంతోషకరమన్నారు.

అనంతరం సమాజ సేవ, విద్యారంగంలో తోడ్పడుతున్న పలువురు మహిళలను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. గచిన రెండు నెలల పాలనలో సర్పంచ్ చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సుశీల, జడ్పీహెచ్ఎస్ వైస్ ప్రిన్సిపల్ రమాదేవి, సబ్ సెంటర్ ఇంచార్జి డాక్టర్ శ్రేయ, ఉపసర్పంచ్ దూస శంకర్, వార్డుసభ్యులు కన్నె భరత్, మేడిపల్లి సుష్మిత రమేష్, ఏర్పుల హరికృష్ణ, కందికంటి అనూష ప్రవీణ్, భవాసశివ ముదిరాజ్, కొత్త అరుణ్ కుమార్ గౌడ్, కోదాసు మణెమ్మ, కందికంటి నర్సింగరావు, నెమురగోముల మహేష్, మహిళా సంఘాల నాయకురాళ్ళు, ఆశావర్కర్లు, గుండోజు రంగదాసు ట్యూషన్ టీచ్చర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

# గుట్టంపల్లిలో 9 లక్షల రూపాయలతో ఐ మాక్స్ లైట్ల కు భూమి పూజా

### - సర్పంచ్ జంగయ్య - ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:9): సోమవారం నాడు ఉదయం గుట్టం పల్లి గ్రామ పంచాయతీ దగ్గర 9 లక్షలతో మంజూరైన ఐ మాక్స్ లైట్ల కు గ్రామ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు, పాలక వర్గం ఆధ్వర్యంలో భూమి పూజా చేశారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గం సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, మండల పరిధిలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. గుట్టం పల్లి లో 9 లక్షల రూపాయల తో ఐ మాక్స్ లైట్ల కు భూమి పూజా చేసినసర్పంచ్ జంగయ్య

# తుమ్మలపల్లిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

### - ముఖ్య అతిథిగా పాల్గొన్న డి ఎల్ పి ఓ మల్లారెడ్డి - సర్పంచ్ సానా సలీమ్ హర్షద్ పటేల్




జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:9): మండల పరిధిలోని తుమ్మల పల్లి లో సోమవారం నాడు ఉదయం నుంచి సాయంత్రం వరకు సర్పంచ్ సానా సలీమ్ పటేల్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డి ఎల్ పి ఓ మల్లారెడ్డి గ్రామములో పరిశుభ్రత గూర్చి అడిగి తెలుసుకున్నారు. మల్లారెడ్డి మాట్లాడుతూ తుమ్మల పల్లి లో సర్పంచ్, పాలక వర్గం ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు జరుగుతున్నాయి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎం పి ఓ హన్మంతు రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సౌజన్య రెడ్డి, ఉప సర్పంచ్ పిట్ట శేకర్, పిట్ట సాలోమి, మాణిక్ రావు, అజమ్ పటేల్, బంగారు అంజయ్య, మమత, రాజు కుమార్, పి. శేకర్, మాజీ సర్పంచ్ బంగారు గోపాల్, పిట్ట ఎలీషా, బంగారు పాపయ్య, పిట్ట జంగయ్య, మాల నర్సింహులు, జోగు ప్రశాంత్, వడ్ల కృష్ణ, నర్సింలు, మాల రవి, ఎం. శ్రీ శెయిలం, ఆటో గోపాల్, పిట్ట బిమాయ్య, పిట్ట ప్రవీణ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

### - పూజలో పాల్గొన్న సంఘం నాయకులు



షాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 09) ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతోందని ఆర్యవైశ్య సంఘం నాయకులుఉడుత శ్రీనివాస్ గుప్తా అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొమరబండ గ్రామంలో శ్రీ బుగ్గరామేశ్వరస్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కోరికలు తీర్చే కొంగు బంగారం శ్రీ బుగ్గరామేశ్వరసామి అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలన్నారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. అనంతరం బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం అక్కయ్య మంజుల ఆత్మ, పరమాత్మ గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెంకటయ్య, గ్రామసర్పంచ్ పద్మమ్మ గోపాల్, సంఘం నాయకులు గడ్డం రమేష్ గుప్తా, సంతోష్ కుమార్ గుప్తా నరాల పూర్ణచందర్ గుప్తా . నరాల మల్లేష్ గుప్తా. యాద శ్రీనివాస్ గుప్తా. గుండా సురేష్ గుప్తా, బాల్ రాజు గుప్తా, ఆకారం శ్రీనివాసుప్ గుప్తా, భాస్కర్ గుప్తా, నీల నర్సింహులుగుప్తా, జగదీష్ గుప్తా, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మీర్‌పేట్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

### ఉత్తమ మహిళలకు సన్మానం మాజీ కార్పొరేటర్ అనిల్ కుమార్ యాదవ్



బాలాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 09):అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జీహెచ్ఎంసీ 60వ డివిజన్ మీర్‌పేట్‌లోని మున్నూరు కాపు మహిళ పరపతి సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ హాజరై మహిళలను అభినందించారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో సమాజానికి సేవలందిస్తున్న మహిళలకు ఉత్తమ మహిళా పురస్కారాలు అందజేశారు. అలాగే నూతనంగా ఎన్నుకోబడిన మున్నూరు కాపు మహిళా సంఘం కార్యవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ...మహిళల పాత్ర సమాజ నిర్మాణంలో ఎంతో కీలకమని పేర్కొన్నారు. మహిళలు విద్య, ఉద్యోగం, నాయకత్వం వంటి అన్ని రంగాల్లో ఉన్నత స్థానాలకు ఎదిగినప్పుడే సమాజంలో వారికి తగిన గౌరవం, సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ అబ్బనమోని గోపి యాదవ్, మహిళా సంఘం అధ్యక్షురాలు నాయిని స్వప్న, ఉపాధ్యక్షురాలు మామిడి సుభద్ర, ప్రధాన కార్యదర్శి విరమల్ల కోమలత, సభ్యులు మామిడి రమ్య, సిరికొండ భార్గవి, కుల్లా ప్రమీల పాల్గొన్నారు. అదేవిధంగా మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు ప్రమోద్ పటేల్, సామాజిక కార్యకర్తలు భీమరాజు బిక్షపతి, ముక్కాముల లక్ష్మణ్ యాదవ్, బక్కతట్ల కృష్ణ యాదవ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# బాలాపూర్‌లో అక్రమ లేఅవుట్‌లపై ఫిర్యాదు

### - ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్‌కు వినతి - శివాజీ చౌక్ గణేష్ చౌక్ మధ్య జరుగుతున్న పనులు వెంటనే నిలిపివేయాలని డిమాండ్



బాలాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 09):బాలాపూర్ గ్రామ పరిధిలో అక్రమంగా నిర్వహిస్తున్న లేఅవుట్‌లపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్‌కు అధికారిక ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు బోర్ర రవి ఫిర్యాదు అందజేశారు. ఫిర్యాదులో భాగంగా బాలాపూర్ గ్రామంలోని శివాజీ చౌక్ నుంచి గణేష్ చౌక్ మధ్య అక్రమంగా లేఅవుట్ అభివృద్ధి పనులు కొన సాగుతున్నాయని వివరించారు. ప్రభుత్వ నిబంధనలు, అనుమతులు లేకుండానే వెంచర్ పనులు జరుగుతున్నాయని ఆరోపిస్తూ వెంటనే ఆ పనులను నిలిపివేయాలని కోరారు. ప్రత్యేకంగా సర్వే నంబర్ 10లో రెండు ఎకరాలకు పైగా భూమిలో లేఅవుట్ పనులు జరుగుతున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అదేవిధంగా పక్కనున్న ఇతర సర్వే నంబర్లలో కూడా అనుమతులు లేకుండా వెంచర్లు వేస్తూ ప్లాట్లు ఏర్పాటు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అక్రమ లేఅవుట్‌ల వల్ల భవిష్యత్తులో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని, రోడ్లు, డ్రైనేజీ, మౌలిక సదుపాయాల సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని తెలిపారు. అందుకే వెంటనే సంబంధిత అధికార యంత్రాంగం స్పందించి అక్కడ జరుగుతున్న పనులను ఆపివేయాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిప్యూటీ కమిషనర్‌ను కోరారు. అక్రమంగా లేఅవుట్‌లు అభివృద్ధి చేసి అమాయక ప్రజలను మోసం చేసే ప్రయత్నాలను అరికట్టాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే భూవ్యవహారాలు జరగాలని ప్రజలు స్పష్టం చేశారు. ఈ ఫిర్యాదుపై సంబంధిత శాఖలు సమగ్రంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు సమాచారం.

# చౌదరి గూడెంలోనీ తెలంగాణ చౌరస్తా వద్ద స్వాతంత్ర్య సమరయోధుడు రామలింగం జయంతి



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:9): సోమవారం నాడు తెలంగాణ చౌరస్తాలో చౌదరి గూడెం గ్రామానికి చెందిన ఆర్యసమాజ వ్యవస్థాపకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు పండిత్ ధర్మ ప్రకాష్ అర్యా రామలింగం గారి 102 వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్వేత చంద్రబాబు గౌడ్ ముఖ్య అతిథి లుగా అజారైనరు. ఉప సర్పంచ్ హజ్జు, వార్డు సభ్యులు పోగుల ప్రకాష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం డీ. మసూద్, నుర్, పండిత్ ధర్మ ప్రకాష్ ఆర్యా రామలింగం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కాలనీలలో సమస్యలు తక్షణమే పరిష్కరించాలి : ఏకే మురుగేష్,మాజీ కార్పొరేటర్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లో అర్హులైన వారందరికీ అమలు చేయాలని మాజీ కార్పొరేటర్ ఏ.కే. మురుగేష్ కోరారు. సోమ వారం మల్కాజిగిరి జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన, వివిధ కాలనీవాసులతో వెళ్ళి జోనల్ కమిషనర్ సంచిత్ అగర్వాల్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం మురుగేష్ మాట్లాడుతూ తాళ్లబస్తిలోని హనుమాన్ ఆలయం దగ్గర పవర్ బోర్ మర మ్మతు చేయించాలని, బీజేఆర్ నగర్, సత్తి రెడ్డి కాలనీ, పీవీఎన్ కాలనీ, సత్య రాఘవేంద్ర కాలనీ, వెంకటేశ్వర కాలనీలలో దోమల బెడ ద విపరీతంగా ఉందని, దోమ కాటు వల్ల ఆయా కాలనీ వాసులు రోగాల బారిన పడు తున్నారని వాపోయారు. గత రెండు నెలలు గా ఫాగింగ్ చేయడం లేదని, తక్షణమే కాలనీ లలో ఫాగింగ్ నిర్వహించాలని ఆయన , జెడ్సీ ని కోరారు. ఆరు గ్యారంటీల్లో ఒకటైన 200 లోపు ఉచిత విద్యుత్ అర్హులైన వారం దరికీ అమలు చేయాలని బీజేఆర్ నగర్, శ్రీ నగర్, తాళ్ళ బస్తీ, కస్తూరిబా కాలనీ, తిరుమ ల్ నగర్ వాసులు వినతి పత్రాలు ఇచ్చారు. ఈ సమస్యల పై జోనల్ కమిషనర్ సానుకూ లంగా స్పందిం చి, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి ఆనంద్, వై.ఉమాపతి , ఇప్పల వెంకటేష్, సందిగారి నర్సింగ్ రావు, వై.సంతోష్, బాబూరావు, తాళ్ళబస్తీ వెంకటే ష్, మురళీనాయుడు, రాజేష్, తిరుపతి, అయూబ్, ఆర్.స్వామి, దప్పు సాయి, దాసు తదితరులు పాల్గొన్నారు.

# కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

## మహిళా పోలీసుల సేవలకు సీఐ రాజశేఖర్ రెడ్డి ప్రశంసలు





కూకట్ పల్లి మేజర్ న్యూస్, మహిళల భద్రతే మా ధ్యేయం... వారి సాధికారతే సమాజ పురోగతికి బలం" అని కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ సీఐ రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్క రించుకుని సోమ వారం కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా సాధికారత, భద్రత సమాజంలో మహిళల పాత్రను గుర్తిస్తూ స్టేషన్‌లో సేవలందిస్తున్న మహిళా పోలీస్ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమానికి కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా సీఐ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నేరాల నియంత్రణలో మహిళా పోలీస్ అధికారుల పాత్ర రోజురోజుకూ మరింత కీలకమవుతోందన్నారు. సమాజంలో మహిళల భద్రత కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మహిళా పోలీస్ సిబ్బంది సేవలను ఆయన ప్రశంసించారు. ధైర్యం, కర్తవ్యనిష్ఠ, సేవాభావం కలగలిపిన మహిళా పోలీస్ సిబ్బంది పోలీస్ శాఖకు గర్వకారణమని పేర్కొన్నారు. మహిళలు నేడు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ సమాజ అభివృద్ధికి దోహదపడుతున్నారని సీఐ తెలిపారు. పోలీస్ శాఖలో కూడా మహిళలు కీలక బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా సాధించగలరని ఆయన అన్నారు. కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో మహిళా సిబ్బంది చేస్తున్న సేవలను గుర్తిస్తూ వారికి పుష్పగుచ్ఛాలు అందించి సన్మానించారు. మహిళా పోలీస్ సిబ్బంది కూడా ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు.

# విద్యా కమిషన్ రిపోర్టును ఖండిస్తున్నాం : ధర్మ టీచర్స్ యూనిటీ వెల్లడి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ విద్యా కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన విద్యా విధాన పత్రం 2026 ను ఖండిస్తున్నామని తెలంగాణ ధర్మ టీచర్స్ యూనిటీ కన్వీనర్ సుంకర శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు సంస్థ కో కన్వీనర్లు ఉపేందర్, రమేష్, సుధాకర్ ,రవిచంద్రన్, రాజు, సభ్యులు జనార్దన్, అంబేద్కర్ లతొ కలిసి సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో సుంకర శ్రీనివాస్ మాట్లాడారు. విద్యా కమిషన్ రిపోర్టులోని కొన్ని అంశాలను మాత్రమే తాము స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులకు దేశంలో ఎక్కడా లేని వేతనాలు ఇస్తున్నారు అనడం సబబు కాదన్నారు. ధరలకు అనుగుణంగా వేతన సూచితో ప్రభుత్వాలు నిర్ణయించిన గౌరవప్రద వేతనాలు మాత్రమేనని తెలిపారు. రాష్ట్రంలో జూనియర్ అసిస్టెంట్ ను మొదలుకొని సెక్రటరీ వరకు ప్రమోషన్లు వస్తున్న, ఉపాధ్యాయులకు మాత్రం నామమాత్రంగానే ఉన్నాయని అన్నారు. పి ఆర్ సి ని తక్షణమే అమలు చేయాలని, ఐదు డి ఎ లను వెంటనే ప్రకటించాలని కోరారు. పెన్షనర్స్ కు రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను, పేరుకుపోయిన బకాయిలన్నింటిని ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లో ఉపాధ్యాయుల సమస్యలు తీరుస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం , రెండున్నర సంవత్సరములు గడిచిన అమలు చేయలేదని ఆవేదన చెందారు. విద్యా కమిషన్ సిఫార్సులు ఉపాధ్యాయుల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని చెప్పారు. అన్ని మండలాలలో రెగ్యులర్ ఎంఈఓ లను నియమించాలన్నారు. బడ్జెట్లో విద్యకు 20 నుంచి 25 శాతం నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. విద్యను ప్రజాస్వామ్యం చేయాలని ప్రభుత్వాలను వారు కోరారు.

# చింతల రవికుమార్‌కు కృష్ణ గోపాల్ సేవా సమితి శుభాకాంక్షలు

## ▶▶ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతు శాలువాతో సత్కారం ▶▶ సేవా సమితి జ్ఞాపిక అందజేత




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవి కుమార్‌కు కృష్ణ గోపాల్ సేవా సమితి సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. చింతల రవికుమార్ పుట్టిన రోజును పురస్కరించుకొని వనస్థలి పురంలోని ఆయన కార్యాలయంలో కలిసిన కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతు కృష్ణ గోపాల్ సేవా సమితి జ్ఞాపికను అందజేస్తు శాలువాతో సత్కరించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్, కోశాధికారి కుష్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్‌గుప్త, ఇసి సభ్యుడు సతీష్‌యాదవ్ లు ఉన్నారు. ఈ సందర్భంగా సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలను అధ్యక్షుడు కపిల్ కుమార్ చింతల రవికుమార్‌కు వివరించారు.

# శంకర్‌పల్లి ఫతేపూర్ వద్ద కారు బైకును ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి

-మద్యం మత్తులో కారు నడపడంతోనే సంఘటన - మృతుడు అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్



శంకర్పల్లి మేజర్ న్యూస్ ( మార్చ్ 10)మద్యం మత్తులో కారు అజాగ్రత్తగా నడిపి బైకును ఢీకొట్టడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శంకర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శంకర్పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం నవాబ్ పేట్ మండలం మాది రెడ్డి పల్లి గ్రామానికి చెందిన బుర్జు కింది నర్సింలు(45) అనే వ్యక్తి ఫతేపూర్ వద్దగల అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. టంగుటూరు గ్రామంలో బంధువుల ఇంటికి వెళ్లడం కోసం రాత్రి 11:30 గంటల సమయంలో అల్ట్రాటెక్ కంపెనీ నుండి బైక్ ( 34 8759) పై వస్తుండగా ఫతేపూర్ గ్రామ శివారులోకి రాగానే అటువైపు నుండి వస్తున్న మహాలింగాపురం గ్రామానికి చెందిన మాచన్న గారి లక్ష్మారెడ్డి (43) టాటా హేరియర్ కారు ( 07 9077)లో మద్యం తాగి,అతివేగంగా నడుపుతూ, ఎదురుగా వస్తున్న బైకును ఢీకొనడంతో బైక్ పై ఉన్న నరసింహులు శరీరానికి తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే ఘటన స్థలంలో ఉన్నవారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతిచెందిన నరసింహులను 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మద్యం మత్తులో ఓ వ్యక్తి మృతికి కారణమైన లక్ష్మారెడ్డిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. సిఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైతే అవి హత్య కిందికే పరిగణించబడతాయని, వీటిని ఎప్పుడు ఉపేక్షించేది లేదని, వారిని చట్టం ప్రకారం రిమాండ్కు తరలిస్తామని, వారికి స్టేషన్ బెయిల్ కూడా ఇవ్వడం జరగదని అన్నారు. ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు.

# భార్యను చంపిన భర్తకు జీవిత ఖైదు 5000 వేలు జరిమాన



షాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 09) భార్యను చంపిన భర్తకు కోర్టు జీవిత ఖైదు విధించింది. వివరాలలోకి వెళితే షాబాద్ సీఐ కాంతా రెడ్డి వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన వడ్డే అనిత (28)కు పదేళ్ల కింద షాబాద్ మండల కేంద్రానికి చెందిన వడ్డె రమేష్‌తో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కొడుకులు ఉన్నారు. అనిత 2021 జూలై 12న రాత్రి 11.30 గంటల సమయంలో ఒక వ్యక్తితో ఫోన్లో మాట్లాడుతుండటం భర్త రమేష్ చూసి అతనితో వివాహేతర సంబంధం ఉందని అనుమానించి గొడవ పెట్టుకున్నాడు. ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరగడంతో రమేష్ కోపంతో అనిత గొంతు నులిమి హత్య చేశాడు. మృతురాలి తల్లి సుగుణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన షాబాద్ పోలీసులు సాక్షాధారాలు సేకరించి కోర్టుకు సమర్పించారు. విచారణ అనంతరం చేవెళ్లలోని అదనపు జిల్లా కోర్టు జడ్జి నిందితుడు వడ్డె రమేష్‌ను దోషిగా తేల్చి జీవిత ఖైదుతో పాటు రూ.5 వేలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో ఖైదీకి జీవిత ఖైదు రావడానికి కృషిచేసిన షాబాద్ సిఐ కాంతారెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ దీపారాణి, కోర్టు కానిస్టేబుల్ ఎండి అనీఫ్, హెచ్ది ప్రభాకర్ లను చేవెళ్ల డిసిపి యోగేష్ గౌతమ్ అభినందించారు.

# బడంగ్‌పేట్ సర్కిల్‌లో పరిశుభ్రతకు ప్రాధాన్యం



బాలాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 09):బడంగ్‌పేట్ సర్కిల్16 పరిధిలో పరిశు భ్రతకు పెద్దపీట వేస్తూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక99 కార్యక్రమంలో భాగంగా సోమవారం విస్తృత స్థాయిలో శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ కమిషనర్ పి. సరస్వతి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విద్యాసంస్థలు, బస్తీ దవాఖానలు మరియు కాలనీల పరిసరాల్లో ప్రత్యేక శుభ్రత చర్యలు చేపట్టారు. ముఖ్యంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నాదర్‌గుల్ ప్రభుత్వ పాఠశాల, చింతలకుంట, భాగ్యకళానగర్, చల్లా లింగారెడ్డి ప్రభుత్వ పాఠశాల పరిసరాల్లో చెత్తను తొలగించి శుభ్రపరిచారు.
అలాగే దావుద్ ఖాన్ గూడ, రాజీవ్ గృహకల్ప కాలనీ, బస్తీ దవాఖానల పరిసరాల్లో కూడా శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ సరస్వతి అల్మాస్‌గూడ సిఎంఆర్ కాలనీల్లో పర్యటించి స్థానికులతో సమావేశమయ్యారు. చెత్తను తడి, పొడి రూపంలో వేరు చేసి స్వచ్ఛ ఆటోలకు అందజేయాలని, అలాగే ఆస్తి పన్నులను నిర్ణీత గడువులో చెల్లించాలని కాలనీవాసులకు అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎం డీఈ అభినయ్ కుమార్, ఏఈ గంగ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ యాదగిరి, జూనియర్ అసిస్టెంట్ ఎం. నరసింహ, పర్యా వరణ ఇంజనీర్ రాము, జవాన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానికంగా మంచి స్పందన పొందిందనీ పేర్కొన్నారు.